

# భారత ఉపరాష్ట్రపతికి అపూర్వ స్వాగతం

రేణిగుంట ఏప్రిల్ 27 ప్రభాతవార్త

భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కు రేణిగుంట విమానాశ్రయంలో సోమవారం రాత్రి అపూర్వ స్వాగతం లభించింది. ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుండి శ్రీవారి దర్శనార్థం రేణిగుంట చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎక్స్ అఫీషియో రెవెన్యూ ఎండోమెంట్ కార్యదర్శి జవహర్ లాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ వాజ్పేయి , జిల్లా ఎస్పి సుబ్బారాయుడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి అడిషనల్ ఎస్పి రవి మనోహరాచారి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి , జిల్లా ఎండోమెంట్ అధికారి ఎం రామకృష్ణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్,శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చెంచయ్య నాయుడు. రేణిగుంట తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026

## సరఫరా పరిమితం
# డిమాండ్ అపరిమితం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి వ్యాపార,వ్యవసాయ ప్రధాన ప్రాంతంగా అభివృద్ధి చెందిందని మరో వైపు పుణ్యక్షేత్రంగా విరాలజిల్లుతుందని అయితే ఇక్కడి అవసరాలకనుగుణంగా పట్టణం పరిసరాల్లో 10 పంపింగ్ స్టేషన్లు ఉన్నాయి. అయితే ఇక్కడ ఎప్పుడూ పెట్రోల్ డీజిల్ కొరత లేదు.కానీ గత మూడు రోజులుగా ఓ వైపు పెట్రోల్,మరో వైపు డీజిల్ కొరత చోటు చేసుకుంది.పరిమితంగా సరఫరా జరుగుతుండగా డిమాండ్ అధికంగా ఉంది. దాంతో ద్విచక్రవాహనదారులు ఎక్కడ పెట్రోల్ వచ్చిందంటే అక్కడకు పరుగులు తీస్తున్నారు. కొన్ని పెట్రోల్బ ంకుల్లో నాణ్యతకు సంబంధించి వాడకందారుల్లో నమ్మకం ఉంది.అక్కడ అధికంగా గుమిగూడుతున్నారు. రెండు రోజులుగా ఓ వైపు ఆర్డిఓ భాను ప్రకాష్రెడ్డి తరచూ పర్యవేక్షించారు. అలాగే శ్రీకాళహస్తి తహశీల్దార్ పివి సుబ్రమణ్యం, తొట్టంబేడు తహశీల్దార్ భారతి తమ పరిధిలోని పెట్రోల్ బంకుల్లో పరిస్తితి సమీక్షిస్తున్నారు. పెట్రోల్ డీజల్ కొరతతో ఆటోల సంచారం కొంత వరకు తగ్గిందని చెప్పవచ్చు లేకుండా ఖాళీ ఆటోలు చక్కర్లు కొట్టేవి.ఈ బాధ తప్పింది.

### క్యాన్లలో పట్టుకొని పల్లెల్లో అమ్ముకుంటూ . . .

పెట్రోల్ డీజల్ కొరత కొందరికి వ్యాపారంగా మారింది. గ్రామాల నుంచి కొందరు వ్యాపారులు క్యాన్లలో పట్టుకకుంటూ తీసుకెళ్లి అమ్మకుంటున్నారు. ఈ నేపథ్యంలో లీటర్ రూ.170లకు విక్రయించుకకుంటున్నట్లు సమాచారం. పట్టణంలో పెట్రల్ రూ.109.10లుండగా గ్రామాల్లో అదనంగా రూ.60లు సంపాదించుకకుంటున్నారు. అయితే సోమవారం పెట్రోల్ బంకుల వద్ద పోలీసు బందోబస్తుతో విక్రయాలుజరటం కనబడింది.

# పెట్రోల్.. పరుగులు

### రెండోరోజూ తప్పని పెట్రోల్ తిప్పలు!
### -మండిపడుతున్న జనం
### -తిరుమలలో సద్దుమణిగిన సమస్య
### -"నోస్టాక్"బోర్డు కనిపించరాదని అధికారుల హుకుం



తిరుపతి/చిత్తూరు- ప్రభాతవార్తబృందం :

తిరుపతి జిల్లాలో ప్రధానంగా తిరుపతి నగరంలో ఎక్కడా కూడా పెట్రోల్, డీజిల్ లేదనే బోర్డులు కనిపించరాదని అధికారులు హుకుం జారీచేసి మల్లగుల్లాలు పడుతున్నా పెట్రోల్ బంకుల యజమానులు మాత్రం మొండిపట్టువీడటం లేదు. దీంతో రెండవరోజూ సోమవారం కూడా సాయంత్రం వరకు దాదాపు చాలావరకు పెట్రోల్ బంకులు మూతబడ్డాయి.తిరుపతి నగరంతోబాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ కొరతతో పెట్రోల్ బంకులు తెరచుకోలేదు. నగరంలోనే ప్రధాన ప్రాంతాల్లో ఉన్న పెట్రోల్ బంకుల్లో పూర్తిగా డెడ్స్టోరేజీ స్థాయికి చేరుకోవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఉదయం నుండే అనేక చోట్ల పెట్రోల్ బంకుల ముందు వాహనదారులు బారలుతీరడం కనిపించింది. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో నగరంలోని ట్రాఫిక్ పోలీస్స్టేషన్కు ఆనుకునే ఉన్న పోలీస్శాఖ నడుపుతున్న ఐఓసి పెట్రోల్ బంకులో పూర్తిగా పెట్రోల్, డీజిల్ నిల్వలు లేకపోవడంతో వాహనదారులు ఎండలను కూడా లెక్కచేయకుండా నిరీక్షించారు. ఆదివారం రాత్రి నుండి తిరుపతి జిల్లాలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సంయుక్త కలెక్టర్ ఆర్.గోవిందరావులు స్వయంగా పలు పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వ సామర్థం ఎంత, ఏ మేరకు ఉందనేది రికార్డులు తనిఖీ చేశారు. ఇంధనం సమస్య తీవ్రంగా 48గంటలు దాటినా కొరత వెంటాడుతోంది. ఉన్నఫళంగా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు పెట్టి, త్రాళ్ళతో,ప్లాస్టిక్ బారీకేడ్లు ఏర్పాటుచేయడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా సంయుక్తకలెక్టర్ ఆర్.గోవిందరావు అఘమేగాలపై ఐఒసిఎల్, బిపిసిఎల్, హెచ్పిసిఎల్,నయారా పెట్రోల్ డీలర్ల యజమానులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆయా సంస్థల పెట్రోల్ బంకుల సేల్స్ అధికారులతో సమీక్షించి, డిమాండ్ కు తగినట్లు పెట్రోల్, డీజల్ స్టాక్ ను తెప్పించుకోవాలని స్పష్టంగా ఆదేశించారు.

పెట్రోల్ బంక్ ల వద్ద స్టాక్ లేదని బోర్డులు పెడుతున్నారని, అవసరానికి తగినట్లుగా ముందుగా ఆయిల్ ట్యాంకర్ లను తెప్పించుకుని పెట్రోల్ బంక్ ల వద్ద స్టాక్ ఉంచుకోవాలన్నారు. ప్రజలందరికీ వారి నిత్యావసరాలకు అవసరమైన మేరకు పెట్రోల్ ,డీజల్ ను ఆయిల్ కార్పొరేషన్ ల ద్వారా సమన్వయం చేసుకుని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షి ంచుకుంటూ నిల్వలు ఉంచుకోవాలని తెలిపారు. మరీ మంగళవారం ఉదయానికి పరిస్థితి అంచనావేయాల్సి ఉంది. ఒకవైపు పెట్రోల్ కోసం ఉదయం నుండి బారులుతీరినా మరోవైపు అధికారులు ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,సాయంత్రానికి సాధారణ పరిస్థితి నెలకొంటుందని భరోసానిస్తున్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరతపై వదంతులు నమ్మొద్దు :ఎస్పీ

తిరుపతి,ఏప్రిల్ 27ప్రభాతవార్త:



తిరుపతి నగరంలో పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వదంతులపై,అసత్య ప్రచారాలను నమ్మవద్దని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బ రాయుడు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అవసరానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. తిరుపతి పరిధిలో 26 బంకులు మాత్రమే తాత్కాలికంగా డ్రై అవుట్ అయ్యాయని, వాటికి కూడా ఈరోజు ఇంధనంసరఫరా చేయబడుతుందని తెలిపారు. సాయంత్రానికి పూర్తిస్థాయిలో పనిచేయనున్నాయని వెల్లడించారు.

## వీడని భయం

చిత్తూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

జిల్లాలో పెట్రోల్, డిజీల్ కొరత లేదని జిల్లా అధికార యంత్రాంగం స్పష్టం చేస్తున్నప్పటికీ వాహన వినియోగదారుల్లో మాత్రం పెట్రోల్, డిజీల్ కొరతపై భయం వీడటం లేదు. అధికార యంత్రాంగం ఎంత చెప్పినా పెట్రోల్, డిజీల్ లభ్యం అవుతుందో! లేదో! అన్న ఆందోళనతో అత్యధికులు పెట్రోల్ బంకుల వద్దకు క్యానులు తీసుకొని వెళ్ళి నిల్చుండటంతో పరిస్థితి జఠిలం అవుతుంది. జిల్లాతో పాటు ప్రక్క జిల్లాల్లో పెట్రోల్, డిజీల్ కొరత ఆదివారం తీవ్రంగా వుందని వార్తలు రావడం, కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు పెట్టటంతో వాహనదారులు భయాందోళనలకు గురయ్యారు. పెట్రోల్, డిజీల్ కొరతపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించే సమయానికే పరిస్థితి చేయిదాటింది. అత్యధిక చోట్ల పెట్రోల్, డిజీల్ కొనుగోలు చేసి స్టాక్ వుంచుకోవాలని నిర్ణయించిన వాహనదారులు పెద్ద ఎత్తున క్యాన్లు తీసుకుని పెట్రోల్ బంకులకు వెళ్ళడంతో పెట్రోల్ బంకుల యాజమానులు సైతం నిజంగానే పెట్రోల్, డిజీల్ కొరత ఏర్పడుందని భావించి కొన్ని చోట్ల పెట్రోల్, డిజీల్ నో స్టాక్ బోర్డులు పెట్టేశారు. పెట్రోల్, డిజీల్ కొరత తీవ్ర రూపం దాల్చిందని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగడంతో ఆపై రంగంలోకి దిగిన జిల్లా అధికార యంత్రాంగం పెట్రోల్, డిజీల్ బంకుల తనిఖీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి జిల్లాలో ఎక్కడా పెట్రోల్, డిజీల్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### బైటకొడియంబేడు వద్ద మోటార్సైకిల్ను ఢీకొన్న కారు









నాగలాపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

నాగలాపురం మండలం బీకే బేడు గ్రామం సమీపంలో రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళుతున్న పాలమంగళం గ్రామానికి చెందిన టి.నాగరాజు(25) అ క్కడికక్కడే మరణించగా, కృష్ణమరాజుల కండ్రిగ గ్రామం నివాసి వినోద్ పుత్తూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. పుత్తూరు వైపు కారు వెళుతుండగా మోటార్ సైకిల్పై ఎదురుగా వస్తున్న నాగరాజు, వినోద్ కంటైనర్ లారీని ఓవర్టేక్ చేయడానికి ప్రయత్నించి రోడ్డులో కుడివైపుకు వెళ్లడంతో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదసమయంలో మోటారు సైకిల్పై వెళుతున్న నాగరాజు, వినోద్ ఇద్దరూ హెల్మెట్ లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతింది. మోటారు సైకిల్కి అగ్ని అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్యవేడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మోటారు సైకిల్ రైడర్ నిర్లక్ష్యంగా ఓవర్టెక్ చేయడం వల్ల ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంతర్జాతీయ వేదికపై తిరుపతి కీర్తి

### సౌత్ కొరియా ఖివరల్డ్ క్లైమేట్ సిటీస్ ఫోరంఖిలో పాల్గొన్న తుడా చైర్మన్, వి.సి.

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



ప్రపంచ పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర నగరాల నిర్మాణమే లక్ష ్యంగా దక్షి ణ కొరియాలోని యోసు నగరంలో నిర్వహించిన "వరల్డ్ క్లైమేట్ సిటీస్ ఫోరం" లో తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతినిధి బృందం పాల్గొని తిరుపతికి చేరుకున్నారు.తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి జాయింట్ కలెక్టర్ తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని, తిరుపతి ప్రాంతంలో చేపడుతున్న పర్యావరణ హిత అభివృద్ధి పనులను ప్రపంచ దేశాలకు వివరించారు.సదస్సులో భాగంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్యాత్మిక నగరం తిరుపతిని పర్యావరణ పరిరక్షణలో రోల్ మోడల్గా తీర్చిదిద్దేందుకు తుడా తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యంగా గ్రీన్ కవర్ పెంచడం, ఎనర్జీ ఎఫిషియంట్ ట్రాన్స్పోర్ట్ , వ్యర్థాల నిర్వహణపై విదేశీ ప్రతినిధులతో చర్చించారు. వాతావరణ మార్పులను తట్టుకోగల మౌలిక సదుపాయాల కల్పనలో అంతర్జాతీయ నగరాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయి నగరాల సరసన తిరుపతిని నిలబెట్టడమే మా లక్ష ్యమని తెలిపారు.కొరియాలో మేము చూసిన అత్యుత్తమ పద్ధతులను మన ప్రాంతంలో అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు.వివిధ దేశాల మేయర్లు, అర్బన్ ప్లానర్లు మరియు పర్యావరణ శాస్త్రవేత్తలతో వి.సి. గోవిందరావు భేటీ అయ్యారు. అధునాతన సాంకేతికతను ఉపయోగించి రూరల్ మరియు అర్బన్ ప్రాంతాలను స్మార్ట్ !! క్లీన్ సిటీలుగా ఎలా మార్చవచ్చనే అంశంపై అధ్యయనం చేశారు.

# సంఘమిత్రలకు వరాల జల్లు

### ప్రతి ఉద్యోగికి 3సెంట్ల భూమి : ఎమ్మెల్యే సుధీర్రెడ్డి



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని సంఘమిత్రలకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుదీర్రెడ్డి సోమవారం వరాల జల్లులో ముంచెత్తారు.ప్రభుత్వం రూపొందించిన సెల్ఫోన్ మొబైల్స్ పంపిణి కార్యక్రమాలకు హాజరైన ఆయన మహిళల హర్షధ్వనాల మధ్య వరాలు కురిపించారు.నియోజవర్గంలో రూ.40లక్షలు వెచ్చించి 230 మంది సంఘమిత్రలకు సెల్ఫోన్లు అందించామన్నారు.సంఘమిత్రలకు కష్టానికి ప్రతిఫలితంగా ఇచ్చే వేతనం రూ.10వేలు పెంచాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.ఇక్కడ సంఘమిత్రలు జవాబుదారి తనంతో పని చేస్తున్నారు.కాబట్టి వారికి వారి పని చేసే స్థలంలోనే ఇళ్ళస్థలాలు అందిస్తామన్నారు. పక్కాగా 3ంసెంట్లు భూమిని అందించి గత శాసనసభ్యుడు రాజకీయ లబ్ధి కోసం ఇచ్చిన కాగితాల్లా కాకుండా పక్కాగా పోజిషన్ సర్టిఫికేట్లుతో అందిస్తానని దాని మీద బ్యాంకు రుణాలు కూడా తీసుకోవచ్చునని ఎంఎల్ఏ ప్రకటించారు.

### జవాబు దారి తనంతో పని చేస్తా!20 సంవత్సరాలు ఆశీర్వదించండి:

అందరిలా కాకుండా జవాబుదారితనంతో మార్పు కోసం పని చేస్తా! మీరు ఆశీర్వదించండి.20 సంవత్స రాలు సేవలిందిస్తానని శాసనసభ్యుడు సుధీర్రెడ్డి మహిళల హర్షధ్వనాల మధ్య కోరారు.తన తండ్రి పాతికేళ్ళు పరిపాలించారని, తన తాత ఎంఎల్ఏగా ఉన్నారని మరో తాత ముఖ్యమంత్రిగా ఉన్నారని తనకు శాసనసభ్యుని పదవి కొత్తకాదని అయితే ఏదో వచ్చాము! కూర్చున్నాము. అంటూ కాకుండా ప్రజాసంక్షేమమే పరమావధిగా పని చేస్తానని ప్రకటించారు.మహిళల ముఖంలో నవ్వే తమకు ప్రధానం అని సుదీర్రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మహిళలతో శాసనసభ్యుని సతీమణి రిషితారెడ్డి ఎన్నికల ముందు మీతో కాలసా! అందుకే నేడు అందరితో కలసి గడపాలని వచ్చానని వివరించారు.

### ఎయిర్టెల్ టవర్తో సమస్య:

ఈ సందర్భంగా సభలో మహిళలు మాట్లాడుతూ 'ఎయిర్టెల్' టవర్ సరిగ్గా రావటం లేదని ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించాలని ఎంఎల్ఏ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

# పారని ఇన్ఛార్జి మంత్రి అనగాని రాజకీయ పాచిక !

### - సీనియర్ నేతల అలక -పార్టీ కార్యక్రమాలకు ఎమ్మెల్యేల డుమ్మా

ప్రభాతవార్త-తిరుపతి:

సిఎం చంద్రబాబు సొంత జిల్లా తిరుపతి జిల్లా లోటిడిపినేతలను తన గుప్పిట్లో పెట్టుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ వేచిన పాచిక వికటించింది. ఆయన చర్యల వల్ల సీనియర్ నేతలు అలిగి కూర్చున్నారు. పదవులు ఇస్తేనే పని చేస్తాం, లేదంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం అన్న హెచ్చరిక సంకేతాలు పంపుతున్నారు. పార్టీలో సమన్వయం కొరవడటంతో వైసిపి నేతల్ని ఎదుర్కొనే వారు కరువయ్యారు. సీనియర్ నేతలతో పాటు కొందరు ఎమ్మెల్యేలు కూడా అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా ఆదివారం తిరుపతిలో జరిగిన టిడిపి పార్లమెంట్ కమిటి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో ఇది స్పష్టంగా కనిపించింది. అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శి సి. దివాకర్ రెడ్డి తో పాటు 42 మంది ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ పరిధిలో ఏడుగురు ఎమ్మెల్యేల్లో కేవలం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఇద్దరే పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కె రామకృష్ణ, గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్ డుమ్మా కొట్టారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం సస్పెండ్ అయినందున అక్కడి పార్టీ ఇంచార్జి శంకర్ రెడ్డి పాల్గొన్నాడు. తిరుపతి ఎమ్మెల్యే జనసేన పార్టీ కాబట్టి పాల్గొనలేదు..

మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఫైర్ బ్రాండ్ డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి అనగానిపై కోపంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు.. ఆరు నెలల క్రితం ఆయన ఒక టీవీ ఛానల్ డిబేట్ లో అనగానిపై పరోక్షంగా సంచలన ఆరోపణలు చేశారు. ఆయనకు పార్టీ కార్యకర్తలకంటే ఇతర విషయాలపై మక్కువ అంటూ ఆరోపణలు చేశారు. దీంతో కక్ష కట్టిన మంత్రి తిరిగి సుధాకర్ రెడ్డికి పార్టీ పదవి ఇవ్వకుండా అడ్డు పడ్డారు.

అలాగే జిల్లాలోని సీనియర్ నాయకులు మాజీ మంత్రి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరసా రత్నం కు కూడా పార్టీ పదవి రాకుండా మంత్రి మోచేయి అడ్డు పెట్టారని అంటున్నారు. పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధులు డాక్టర్ కోడూరు బాల సుబ్రమణ్యం, మాజీ కార్యనిర్వహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, రాష్ట్రపార్టీ మాజీ కార్యదర్శులు సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, శ్రీనివాసులు,వి.పుష్పావతియాదవ్ తదితరులకు పార్టీ పదవులు రాకుండా అడ్డుపడ్డారని కోడైకూస్తున్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్కు రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పదవి కల్పించి ఆ వర్గంలోని యాదవ నేతలు మాజీ రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ , కృష్ణ యాదవ్ లను పక్కన పెట్టారు. కొత్తగా వైసిపి నుంచి వచ్చిన వైసిపి మాజీ కార్పొరేటర్ అన్నా అనితా యాదవ్ ను రాష్ట్ర



కార్యదర్శిగా చేయడం కోసం సీనియర్ మహిళా నేత మాజీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పుష్పాయాదవ్ కు మంత్రి అన్యాయం చేశారనేది మండిపడుతున్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడుకు అదనంగా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పదవి ఇప్పించడం వెనుక సిఎం బంధువుకావడమేనని అంటున్నారు.ఇన్ఛార్జి మంత్రి యావ్వారంపై నగరంలో ఒక వర్గం ఆయనకు వ్యతిరేకంగా రగిలి పోతోంది. దీంతో వైసిపి నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఆర్ కె రోజా సిఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ పై తీవ్రంగా ఘాటైన విమర్శలు చేసినా ఖండించే వారు కరువయ్యారు.



తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో మూడురోజులుపాటు జరిగిన పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు సోమవారం సాయంత్రం వేడుకగా ముగిశాయి.

## ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్లచే ప్రజాదర్బార్



కుప్పం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త
సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలనుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి వాటి పరిష్కారంకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి సాయం, పింఛను, భూ సమస్యలు తదితరాలపై ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వవిప్ డాక్టర్ శ్రీకాంత్ ఎంతో సావధానంగా విని సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడ్తామన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కడ సభ్యులు రాజ్‌కుమార్, వెంకీ, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు బకాయిలు సత్వరం చెల్లింపు

### - కలెక్టరేట్ ఎఓను కలిసి వినతిపత్రం అందజేసిన జిల్లా వైకాపా పిఆర్ అధ్యక్షులు మనోహర్



చిత్తూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు 2025 డిసెంబర్ నుండి పెండింగ్‌లో వున్న కూలీ డబ్బులను సత్వరం చెల్లించాలని జిల్లా వైఎస్ఆర్‌సిపి పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు కె.మనోహర్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం ఉపాధి కూలీలకు సత్వరం కూలీ డబ్బులు చెల్లించాలని జిల్లా వైఎస్ఆర్‌సిపి పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు కె.మనోహర్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం ఎ.ఓ. కులశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.మనోహర్ మాట్లాడుతూ ఉపాధి పథకంలో భారీ అవినీతి జరిగిందని దీనిపై విచారణ నిర్వహించి ఉపాధి పథకం పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను సత్వరం చెల్లించి ఉపాధి పనులు జరిగే ప్రదేశాల్లో నీరు, నీడ, మందుల సౌకర్యం వుండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కూలీలకు అడిగిన వెంటనే పనులు కల్పించాలని, నకిలీ మస్టర్లు అరికట్టి నిజాయితీగా ఉపాధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనుల్లో బహిర్గతమైన అవినీతిపై సత్వరం చర్యలు తీసుకోవాలని, కూలీలకు సమృద్ధిగా పనులు కల్పించి కూలీలు వలస వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి మణిరాజు, యాదమరి ఎంపిపి సురేష్‌బాబు, వైస్ ఎంపిపి రవీంద్రబాబు, యాదమరి మండల వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ గజేంద్ర, మాజీ సర్పంచ్‌లు దానివేలు, కోటేశ్వర్, అమలనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్‌ర్యాంక్ విద్యార్థినికి ఘన సన్మానం

కుప్పం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



ఇంటర్ ఒకేషనల్ కోర్సుల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన కుప్పం ఎంఎఫ్‌సి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థినిని సోమవారం ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఘనంగా సత్కరించారు. స్టేట్ ర్యాంక్ సాధించడం పట్ల విద్యార్థినిని అభినందించారు. వారి ఉన్నత చదువులకు తగు సహాయ సహకారాలు తప్పక అందిస్తానని పేర్కొన్నారు.విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డిఎన్ జగదీష్‌బాబు పాల్గొన్నారు.

## మురుగు కాలువలకు మోక్షం

బైరెడ్డిపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త
మేజర్ పంచాయతీ బైరెడ్డిపల్లిలోని ఎంబిటి రోడ్డు పక్కన గల మురుగునీటి కాలువలకు పంచాయతీ అధికారులు మోక్షం కలిగించారు. మురుగునీటితో నిండి ఉన్న కాలువలను శుభ్రం చేయించారు. ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి దగ్గరుండి పనులను చేయించారు. ప్రజలు కూడా చెత్తచెదారాలు డ్రైనేజీల్లో పడేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ఎంపిడిఓ సూచించారు. కాలువలు శుభ్రం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## పేదల ఆరోగ్య వరప్రదాయిని సంజీవని

### - టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్

కుప్పం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబు నాయుడు పేదలకు ఆరోగ్య వరప్రదాయినిగా సంజీవని ప్రాజెక్టు (టాటా డిఐఎస్‌సి) తీసుకువచ్చి అమలు చేస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. సోమవారం వానగుట్టపల్లిలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య రికార్డులు డిజిటలైజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరికైనా అత్యవసర వైద్యం అవసరం అయితే వారికి నిష్ణాతులైన వైద్య నిపుణులచే ఆరోగ్య చికిత్సలు అ ందించడం జరుగు తుందన్నారు. వీటితో పాటు 47 రకాల రక్త పరీక్షలు సైతం ప్రజలకు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టును త్వరలోనే సిఎం చంద్రబాబు చిత్తూరు జిల్లాలో ఆపై రాష్ట్రమంతా అమలు చేస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఫయాజ్ బాషా, విభూషణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల కలయిక

పులిచెర్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త




పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 - 2005 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు గెట్ టు గెదర్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది. అలనాటి పూర్వ విద్యార్థులు ఒక చోట చేరిన వేళ పాత జ్ఞాపకాలను. అప్పటి పాఠశాలలో అల్లరి ఉపాధ్యాయుల దండన ఆటలు ముచ్చట్లు గురించి గుర్తు చేసుకున్నారు. జీవన ప్రయాణంలో కుటుంబ యోగక్షేమాల గురించి ఒకరికి ఒకరు తెలుసు కున్నారు. అలనాటి ఉపాధ్యాయురాలు, గిరిజ, వెంకటరమణారెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, అన్సర్ భాష, కగేంద్రలను ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు

## ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్‌డే : ఎస్పీ



పలమనేరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:
ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్‌డూండీ తెలిపారు. సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సోమవారం చిత్తూరు ఎస్పీ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌డేను ఈ సారి పలమనేరులో నిర్వహిస్తున్నామని ఏవైనా సమస్యలుంటే అర్జీలు అందజేయాలని సూచించారు. ఇప్పటికే పలమనేరు సబ్ డివిజన్ పరిధిలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని వివరించారు. ముఖ్యంగా యువతకు హెల్మెట్లు పంపిణీ చేసి తగిన సూచనలు సలహాలు అందజేశామని తెలిపారు. అలాగే మత్తు పదార్థాలు, ఇంకా డ్రగ్స్ వినియోగంపై వివిధ కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల నేషనల్ హైవే అధికారులు, టోల్‌గేట్ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు గైకొనాలని పోలీసు శాఖకు సహకరించాలని సూచించినట్లు తెలిపారు. పోలీసులు రాత్రిళ్లలో గస్తీలు తిరుగుతూ చోరీలు అరికట్టడానికి తమ వంతు కృషి చేస్తున్నారని ఇందులో సిసి కెమెరాలదే కీలక పాత్ర అని వివరించారు. పెరుగుతున్న జనాభా వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య తీవ్రమౌతోందని దీనిపై మరిన్ని చర్యలు గైకొంటామన్నారు. ఇంకా ఏవైనా సమస్యలుంటే ఇక్కడ డిఎస్పీ, సిఐ ఎస్ఐల దృష్టికి తేవాలని లేదా నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. డిఎస్పీ డేగల ప్రభాకర్, సిఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐలు లోకేష్‌రెడ్డి స్వర్ణతేజ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డిజీల్ కొరతకు పరిష్కారం

### - జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు




చిత్తూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:
జిల్లాలో గత మూడు రోజులుగా పెట్రోల్, డిజీల్ కొరత తీవ్రంగా వుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డిజీల్‌పై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని, చిత్తూరులో అత్యధిక పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయన్నారు. చిత్తూరులోని పలు పెట్రోల్ బంకులను ఆయన సోమవారం సిపిఐ నాయకులతో కలిసి సందర్శించారు. పెట్రోల్ బంకు యాజమానులు పెట్రోల్, డిజీల్ కృత్రిక కొరత సృష్టించకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు పెట్రోల్, డిజీల్ కొరత లేదని పేర్కొంటున్నప్పటికీ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పెట్రోల్, డిజీల్ కొరత స్పష్టంగా కన్పిస్తోందన్నారు. ఎవరైతే పెట్రోల్, డిజీల్ కొరత సృష్టిస్తారో అలాంటి బంకు యాజమానులపై అధికారులు నిఘా వుంచి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## డాక్టర్ విఎం థామస్‌కు దళితులపై చిన్నచూపు

### - మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి ఫైర్

చిత్తూరుహెల్త్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:
ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ దళితులను చిన్నచూపు చూస్తున్నారని మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి ధ్వజమెత్తారు. చిత్తూరులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు దళితుల పట్ల శీతకన్ను చూస్తున్నారని ప్రభుత్వ విప్ చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. జిడినెల్లూరు నియోజకవర్గంలో దళితుల పట్ల ఎవరు శీతకన్ను వేశారనే విషయం అందరికి తెలుసునన్నారు. ఎన్నికల సమయంలో దళిత కాలనీల్లో ఎటిఎం కార్డుల ఆశ చూపి ఓట్లు దండుకున్నది ఎవరనేది అందరికి తెలుసునన్నారు. నియోజకవర్గంలో ఏ కులంపైన జరుగని విధంగా దళితులపై దాడి జరుగుతుండటం సిగ్గుచేటు అని ఆయన పేర్కొన్నారు.

## తవణంపల్లి ఎస్ఐగా రమేష్‌బాబు బాధ్యతలు స్వీకరణ



తవణంపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:
తవణంపల్లి ఎస్ఐగా జి.రమేష్‌బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తవణంపల్లి ఎస్ఐగా పని చేస్తున్న డాక్టర్ నాయక్ గత నెల రోజుల క్రితం బదిలీపై ఇతర జిల్లాకు వెళ్ళడంతో చిత్తూరు టుటౌన్ ఎస్ఐగా పని చేస్తున్న జి.రమేష్‌బాబును నియమిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు. అలాగే మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

## దేశం నేత గోపాల్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

### - ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

శాంతిపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



మండలంలోని అనికెరకు చెందిన మాజీ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం అనికెరలో గోపాల్ రెడ్డి మృతదేహ ంకు ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్న ం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైస్‌ఛైర్మన్ మాట్లాడుతూ గోపాల్‌రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కుప్పం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త
కుప్పం పట్టణంలోని రాధాకృష్ణ రోడ్డు లో నెలకొని ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారికి అభిషేకం, అంకురార్పణం నిర్వహించారు. ఆలయం వద్ద ద్వజారోహణం చేపట్టారు. అనంతరం పగలు శ్రీ వినాయక ఉత్సవం ,రాత్రి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవాలను ఊరేగించారు. 30వ తేదీ స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. మే మూడవ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.



## టిటిడికి 10 టన్నుల కూరగాయలు వితరణ

పలమనేరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానం వెంగమాంబ అన్నదాన సత్రానికి పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి సోమవారం 10 టన్నుల కూరగాయలు విరాళంగా పంపారు. రాష్ట్ర సంచార జాతుల సంఘం అధ్యక్షుడు పూసల రవి ఆధ్వర్యంలో వివిధ రకాల కూరగాయలు సేకరించారు. పూజారులు వాహనానికి పూజలు చేసి ఆశీర్వాదాలు అందజేశారు. శ్రీనివాసా గోవిందా శ్రీ వెంకటేశా గోవిందా అంటూ భక్తులు నినాదాలు చేశారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పలువురు దాతలు టిటిడికి, కీలపట్ల కోనేటిరాయస్వామి గుడికి, కాణిపాకం వినాయకుని గుడి అన్నదాన సత్రాలకు పలమనేరు మార్కెట్ కమిటీ నుండి కూరగాయలు విరాళంగా పంపడం ఆనవాయితీగా వస్తోంది.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## క్రమశిక్షణతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలి

### - హోమ్ గార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్‌కుమార్



చిత్తూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:
హోమ్ గార్డులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని హోమ్ గార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం రాయలసీమ రీజియన్ హోమ్ గార్డ్స్ కమాండెంట్ మహేష్‌కుమార్ హోంగార్డ్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో హోంగార్డుల సేవలు అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. హోంగార్డులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి సమర్ధవంతంగా సేవలు అందించే అవకాశం వుంటుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి వుండాలన్నారు. ఈ సందర్భంగా పలువురు హోమ్‌గార్డులు తమ సమస్యలను కమాండెంట్ మహేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళగా సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ, హోమ్‌గార్డు డిఎస్పీ చిరంజీవి, హోమ్‌గార్డ్స్ ఇన్‌ఛార్జ్ ఆర్ఐ చంద్రశేఖర్, హోమ్‌గార్డ్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనధికార పోస్టర్లు అతికిస్తే కఠిన చర్యలు

### - మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ వార్నింగ్



చిత్తూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:
చిత్తూరు నగర పరిధిలో అనుమతి లేకుండా అతికించే అనధికార పోస్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ వార్నింగ్ ఇచ్చారు. నగర పరిధిలో అనుమతి లేకుండా పోస్టర్లు అతికించే వ్యక్తులు, సంస్థలు, ఏజెన్సీలపై ఎపి మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, కాంపౌండ్ గోడలు, రోడ్డు డివైడర్లు, ఇతర ప్రజా భవనాల గోడలపై అనుమతి లేకుండా పోస్టర్లు అతికించడం చట్ట విరుద్ధమన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని ప్రాంగణాలను శుభ్రంగా, పచ్చదనంతో వుంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, పోస్టర్లు అతికించడం ద్వారా నగర సౌందర్యంను దెబ్బతీసే విధంగా వుండటంతో ఇలాంటి వాటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## అనుమతి లేని పోస్టర్లపై చర్యలు కంటే విగ్రహాలు కన్పించేలా చేయండి

### - నగర కాంగ్రెస్ అధ్యక్షులు టిక్కిరాయల్

చిత్తూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:
చిత్తూరు నగర పరిధిలో అనుమతి లేకుండా పోస్టర్లు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవడం కంటే చిత్తూరు నగర పరిధిలో గాంధీ విగ్రహం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలు కన్పించకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను ముందు తొలగించాలని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్కి రాయల్ మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌కు సూచించారు. చిత్తూరు నగరంను సుందరంగా తీర్చిదిద్దడానికి మున్సిపల్ కమీషనర్ తీసుకుంటున్న నిర్ణయాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మద్దతు తెలుపుతుందని, అదే సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రధాన కూడళ్ళల్లోని విగ్రహాలు కన్పించకుండా కొంతమంది అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు, బ్యానర్లను సైతం నిషేధించి నగరంను సుందరంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సమన్యలకు వేగంగా పరిష్కారం

### - మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్

చిత్తూరుహెల్త్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అందే సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ నరసింహప్రసాద్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రజల నుండి మొత్తం 11 సమస్యలు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌కు అందాయి. వీటిని పరిశీలించిన ఆయన క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిష్కరించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఇళ్ళకు సంబంధించి 3, ఇంజనీరింగ్ విభాగం 4, టౌన్ ప్లానింగ్ 3, ప్రధాన కార్యాలయంకు సంబంధించి ఒక సమస్య అందింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, ఎసిపి సుభప్రభ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గంగమ్మ దయ ఉంటే రూ.10 లక్షలు విరాళమిస్తా

### సేవా అవార్డు గ్రహీత మురుగన్

పలమనేరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:



గంగమ్మ అనుగ్రహముంటే వచ్చే ఏడాది ఉరుసు ఉత్సవానికి రూ.10 లక్షల విరాళమిస్తానని సేవా అవార్డు గ్రహీత, గంటావూరు గంగమ్మ గుడి ఛైర్మన్ డా.మురుగన్ ప్రకటించారు. పలమనేరు సమీపంలోని దండ పల్లె వద్ద ఈ నెల 24,25,26న జరు గుతున్న ఉరుసు ఉత్సవాలకు మురుగన్ రూ.1 లక్ష విరాళం అందజేశారు. చివరి రోజైన ఆదివారం రాత్రి దర్గా వద్ద హజరత్‌బాబా సమాధిని ఆయన సందర్శించారు. ముస్లిం సోదరులు సాదరంగా ఆహ్వానం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ అనుగ్రహముంటే వచ్చే ఏడాది ఉరుసు ఉత్సవాలకు రూ.10 లక్షలు విరాళం అందజేస్తానని తెలిపారు. డబ్బు ముఖ్యం కాదని మానవత్వం ముఖ్యమని అందుకే వివిధ రకాలుగా విరాళాలు అందజేస్తున్నాని వివరించారు.

## జిల్లా ఎస్పీకి పలమనేరు పరిరక్షణ సమితి వినతి



పలమనేరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:
పలమనేరులో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డే (ప్రజా సమస్యల పరిష్కార వేదిక)కు జిల్లా ఎస్పీ తుషార్‌డూండీ స్వయంగా విచ్చేశారు. డిఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలమనేరు పరిరక్షణ సమితినాయకులు హాజరయ్యారు. పలమనేరులో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమౌతోందని ట్రాఫిక్ సమస్యపై ఇప్పటికి ఎన్నో సార్లు పోలీసు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం శూన్యమని ఎస్పీకి విన్నవించారు. ట్రాఫిక్ నియంత్రణపై తక్షణ చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. పోలీసు శాఖపై ప్రజల్లో భారీ అంచనాలు ఉన్నాయని మాటలు కాదు మార్పులతో ఫలితాలు కోరుకుంటున్నారని తెలిపారు. పరిరక్షణ సమితి అధ్యక్షుడు టిఎల్ నరసింహులు, కార్యదర్శి నారాయణ, సభ్యులు రామచంద్రప్ప, విజయకుమార్‌రెడ్డి, విజయకుమార్, ఎంవి మురళి, దొరస్వామి, రెడ్డెప్ప, సంపంగి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్‌పై వైసీపీ ముసలికన్నీరు.. రాజకీయ డ్రామా: ఎమ్మెల్యే ఆరణి

## బంకుల వద్ద నిరసనలు ఉనికి కోసం నాటకం.. పరిస్థితులపై ప్రభుత్వం కంట్రోల్‌లోనే ఉందని స్పష్టం



తిరుపతి విద్య, ఏప్రిల్ 27 ప్రభాత వార్త

పెట్రోల్, డీజిల్ అంశంపై వైసీపీ చేపడుతున్న నిరసనలు కేవలం రాజకీయ డ్రామా మాత్రమేనని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తీవ్రంగా విమర్శించారు. సోమవారం నగరంలోని పలు పెట్రోల్ బంకుల వద్ద వైసీపీ నాయకులు నిరసన పేరుతో హడావుడి సృష్టించడం తమ ఉనికిని కాపాడుకునేందుకే చేస్తున్న ప్రయత్నమని ఆయన ఆరోపించారు.ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షి స్తూ ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా జిల్లా పరిపాలన కూడా పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ గోవిందరావు స్వయంగా పెట్రోల్ బంకులను సందర్శిస్తూ సరఫరా వ్యవస్థను సమీక్షి స్తున్నారని వివరించారు.అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో యుద్ధం ముగింపు పై నెలకొన్న అనిశ్చితి కారణంగా ప్రజల్లో ఆందోళన నెలకొన్నదని, దీనివల్ల కొంతమంది ముందస్తుగా తమ వాహనాలకు పెట్రోల్, డీజిల్ నింపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా క్యూ లైన్లు ఏర్పడినప్పటికీ, సరఫరాలో ఎలాంటి లోటు లేదని స్పష్టం చేశారు.ఇలాంటి పరిస్థితిని రాజకీయంగా మలచుకుని ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం వైసీపీ నాయకులు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. నిరసనల పేరుతో ప్రజలను గందరగోళానికి గురిచేసే చర్యలు సమంజసం కావని, వాస్తవ పరిస్థితిని ప్రజలు బాగా అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అనవసర రాజకీయాలకు తావివ్వకుండా శాంతి,

# తిరుపతి డివిజన్

## అంగన్‌వాడి కేంద్రాలే భవిష్యత్తు విద్యకు పునాది: వసంతాబాయి

### సృజనాత్మక బోధనతో చిన్నారుల వికాసం సాధ్యం: డీఈఓ




తిరుపతి విద్య, ఏప్రిల్ 27 ప్రభాత వార్త

తిరుపతి జిల్లాలో పాఠశాల విద్యాశాఖ , మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చిన్నపిల్లల సంరక్షణ, విద్య కార్యక్రమం కింద జ్ఞానజ్యోతి 120 రోజుల ధృవపత్ర కోర్సు (రెండవ సంవత్సరం)లో భాగంగా జిల్లా వనరుల వ్యక్తులకు ఆరు రోజుల నివాస శిక్షణ కార్యక్రమం తిరుపతి గ్రామీణ పరిధిలోని మెడ్జీ పాఠశాలలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి వసంతాబాయి మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే నాణ్యమైన సంరక్షణ, అభ్యాస వాతావరణం కల్పిస్తే భవిష్యత్తు విద్యకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల్లో సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ, ప్రాథమిక దశలోనే చదువు, లెక్కల నైపుణ్యాలు బలంగా ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆటల ఆధారిత బోధన, అనుభవాత్మక అభ్యాసం ద్వారా పిల్లల్లో సృజనాత్మకత పెంపొందుతుందని తెలిపారు.ఈ శిక్షణ ద్వారా కార్యకర్తలు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, నేర్చుకున్న విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షణ నిపుణులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా హీరా మదర్సా హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

### నిరుపేద బాలికల ఉజ్వల భవిష్యత్తు “షేక్ నౌహీరా” లక్ష్యం

### టిడిపి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఫతుల్లా




చంద్రగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

తొండవాడ వద్ద గల హీరా మదర్సా ఉర్దూ ఉన్నత పాఠశాల 27వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఫతుల్లా మాట్లాడుతూ మైనారిటీ వర్గాలలోని నిరుపేద బాలికల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా హీరా మదర్సా చైర్మన్ షేక్ నౌహీరా విశేష సేవలందిస్తున్నట్లు కొనియాడారు. అత్యున్నత విద్యా ప్రమాణాలు, కార్పొరేట్ స్థాయి వసతి సౌకర్యాలతో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఉర్దూ భాష గొప్పతనాన్ని, వారసత్వాన్ని వివరించారు. ఈ క్రమంలోనే క్రీడలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థినులకు ఆయన మెమొంటోలను బహుకరించి, అభినందించారు. అనంతరం ఇస్లామిక్ డిగ్రీ పూర్తి చేసిన 60 మంది పట్టభద్రులకు ప్రిన్సిపాల్ ముబారక్ జాన్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అబ్దుల్ అజీజ్, టీచర్స్, విద్యార్థినులు, పేరెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధే సాధ్యం

### - ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్



విజయపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వంలోని అభివృద్ధి సాధ్యమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం ఉపాధిహామీ పథకం ద్వారా రెండు కోట్ల రూపాయల వ్యయంతో మండల పరిధిలో చేపట్టిన గాండ్లకండ్రిగ, వరదరాజుల కండ్రిగ, చెంగమనాయుడు కండ్రిగ గ్రామాలకు నిర్మించిన తారు రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రోడ్ల దుస్థితిని పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కోట్ల రూపాయలు వెచ్చించి గ్రా మీణ రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఇంకా అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సమావేశంలో ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ చినబాబు, ఎంపీపీ లక్ష్మిపతిరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్, ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ జిల్లా అధ్యక్షుడు ధనంజయలుయాదవ్, నగరి ఏఎంసీ చైర్మన్ రాజమ్మ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కైలాసం యాదవ్, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు లోకేష్‌రాజు, బాలసుబ్రహ్మణ్యరాజు, శివలింగం, సుధానాయుడు, శివయ్య నాయుడు, గాలి మురళీనాయుడు, రఘుపతినాయుడు, గుణభూషణమ్మ, మురళి, కపిల్, కొండూరు దాము, బీజేపీ నాయకులు యుగంధర్‌రాజు, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు సాయిసుధ ఆస్పత్రిలో ఉచిత బిఎండి పరీక్షలు




తిరుపతిహెల్త్,ఏప్రిల్ 27ప్రభాతవార్త:

తిరుపతి రెడ్డి రెడ్డి కాలనీలోనీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఇంటాస్ ఫార్మా కంపెనీ (ముంబై) ఆధ్వర్యంలో బుధవారం (రేపు)ఉదయం ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహిస్తున్నారు. రేపు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఉచిత ఎముకల సాంద్రత (బి ఎమ్ డి) పరీక్షలు నిర్వహించి ప్రముఖ ఎముకలు, కీళ్లు,నరముల వైద్య నిపుణులు డాక్టర్ బి సుకుమార్ ఉచిత సలహాలు, సూచనలు ఇవ్వబడునని తెలియజేసారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు.

## ఎరువులు మందుల వ్యాపారుల బంద్ విజయవంతం




తిరుపతి,ఏప్రిల్ 27ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందులు విత్తన వ్యాపారస్తులు సోమవారం చేపట్టిన ఒక్కరోజు సంపూర్ణ బంద్ విజయవంతమైంది. డీలర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఒక్కరోజు బంద్ తలపెట్టారు. రైతులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట నాగిరెడ్డి సూచనలతో తిరుపతి జిల్లా యూనియన్ నాయకుడు ఎం.తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లాలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లు సోమవారం ఉదయం నుండి తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. మంగళవారం నుండి యధావిధిగా వ్యాపారాలు జరుగతాయని తెలిపారు.

## నేడే ఏపి పీజీఈసెట్ పరీక్ష

### తిరుపతిలో రెండు సెంటర్లు

### హాజరుకానున్న 531 మంది అభ్యర్థులు

తిరుపతి విద్య, ఏప్రిల్ 27 ప్రభాత వార్త

జిల్లాలో ఏపీ పీజీఈసెట్2026 ప్రవేశ పరీక్ష మంగళవారం జరగనుంది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా ఉన్న కళాశాలల్లో ఎంటెక్, ఎంఫార్మసీ, ఫార్మడీ (పీబీ) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఈ పరీక్షకు తిరుపతిలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ మల్లికార్జునరావు వెల్లడించారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పరీక్షను రేణిగుంట రోడ్డులోని చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాల, కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు రెండో సెషన్ జరుగుతాయి.ఈ పరీక్షను పూర్తిగా కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనుండగా, మొత్తం 531 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సెషన్‌కు 150 మంది, రెండో సెషన్‌కు 150 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. అలాగే శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సెషన్‌లో 111 మంది, రెండో సెషన్‌లో 120 మంది పాల్గొంటారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కన్వీనర్ సూచించారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్షా నిర్వహణలో ఎటువంటి అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## ఘనంగా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి




సత్యవేడు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హన్నా చెప్పారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఓ.హరిప్రసాద్ ఆధ్వర్యంలో వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ హన్నా మాట్లాడుతూ ప్రజాహిత పరిపాలన అందించిన మహనీయుడు వెంకటాద్రినాయుడు అన్నారు. అందుకే రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతిని అధికారిక రాష్ట్ర ఉత్సవంగా జరపాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో కలసి రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు హరిప్రసాద్, మురళీమోహన్, వెంకటేశ్వరులు, రవిశంకర్, సుధాకర్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మరో అవకాశం..

### 30వరకు ఫీజు చెల్లించండి

తిరుపతి విద్య ఏప్రిల్ 27 ప్రభాత వార్త

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరుకావాలనుకునే విద్యార్థులకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ మరో అవకాశం కల్పించింది. ఫీజు చెల్లింపు గడువు ముగిసినప్పటికీ, విద్యార్థుల అభ్యర్థనల నేపథ్యంలో ఈనెల 30వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు ఆర్ఐఓ జి. రాజశేఖర్ రెడ్డి తెలిపారు.వచ్చేనెల 21 నుంచి ప్రారంభమయ్యే ఫస్ట్, సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరుకావాలనుకునే వారు ఈ గడువును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఫీజు చెల్లించని విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించి పరీక్షలకు అర్హత సాధించాలన్నారు.ఇది చివరి అవకాశం కావచ్చని అధికారులు హెచ్చరిస్తూ, ఇకపై గడువు పొడిగింపు ఉండే అవకాశం తక్కువగా ఉందని స్పష్టం చేశారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు సమయపాలన పాటిస్తూ అవసరమైన ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు.

## ఎస్వీయూలో 29న జాబ్ మేళా..

### 900 ఉద్యోగాల భర్తీకి అవకాశం

తిరుపతి విద్య, ఏప్రిల్ 27 ప్రభాత వార్త

తిరుపతిలోని ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈ నెల 29వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారి టి. శ్రీనివాసులు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 900 ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ మేళాకు హాజరై అభ్యర్థులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ, పీజీ, ఫార్మసీ అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అభ్యర్థులు బుధవారం ఉదయం 10 గంటలకు ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో అవసరమైన విద్యార్హతల ధృవపత్రాలతో హాజరుకావాలని అధికారులు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.

## పన్ను గడువు చివరి హెచ్చరిక..

### ఆలస్యమైతే భారీ జరిమానాలు



తిరుపతి రవాణ, ఏప్రిల్ 27 ప్రభాత వార్త

తిరుపతి జిల్లాలోని మోటార్ క్యాబ్‌లు, మ్యాక్సీ క్యాబ్‌లు, బస్సులు, లారీలు, ట్రాక్టర్‌ట్రైలర్లు, టిప్పర్ వాహనాల యజమానులు తమ వాహనాలకు సంబంధించిన త్రైమాసిక పన్నును ఈ నెల 31వ తేదీలోపు ఎలాంటి పెనాల్టీ లేకుండా చెల్లించుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ సూచించారు.గడువులోపు పన్ను చెల్లించని పక్షంలో మే నెల నుంచి 100 శాతం, జూన్ నెలలో 200 శాతం పెనాల్టీ విధించబడుతుందని ఆయన హెచ్చరించారు. తనిఖీల సమయంలో పన్ను బకాయిలు ఉన్న వాహనాలు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.అదేవిధంగా గతంలో నమోదు చేసిన తనిఖీ రసీదులకు సంబంధించిన అపరాధ రుసుములు, బకాయి పన్నులు ఉంటే వాటిని కూడా తక్షణమే చెల్లించాలని సూచించారు. గడువు అనంతరం ప్రత్యేక బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అవసరమైతే వాహనాలను స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రతి వాహన యజమాని తన వాహనానికి సంబంధించిన ఫిట్నెస్, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం, పన్ను వంటి అన్ని పత్రాలను చెల్లుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

## త్వరలో విచారణ కమిటీ నివేదిక..

### ఎస్వీయూలో ఆరోపణలపై కదలిక



తిరుపతి విద్య ఏప్రిల్ 27 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో రెక్టార్‌పై వచ్చిన ఆరోపణలపై వర్సిటీ అధికారులు నియమించిన 15 మంది సభ్యుల విచారణ కమిటీ సోమవారం సమావేశమైంది. ఈ సందర్భంగా ఇరువైపుల వాదనలు వినిపించుకున్న కమిటీ, అంశంపై సమగ్రంగా పరిశీలన కొనసాగించినట్లు సమాచారం. మరిన్ని వివరాలను సేకరించి, లోతైన విచారణ అనంతరం తుది నివేదికను త్వరలో విశ్వవిద్యాలయ అధికారులకు సమర్పించనున్నట్లు తెలుస్తోంది. నివేదిక అందిన వెంటనే సంబంధిత అధికారులు తదుపరి చర్యలు చేపట్టే అవకాశముంది.ఈ పరిణామాల నేపథ్యంలో వర్సిటీలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

## అనుప్పల్లి ప్రత్యేక అధికారి పులి రామ్‌సింగ్ ఘన సన్మానం



రామచంద్రాపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

అనుప్పల్లి పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ పులి రామ్‌సింగ్‌ను మాజీ ఎంపిపి బింధుమాదవి ఘనంగా సన్మారు. సోమవారం అనుప్పల్లి సచివాలయం స్థానిక టిడిపి నాయకులతో కలసి ఆయనకు దుశ్శాలువ అలంకరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలోని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాలలో త్రాగునీరు, పారిశుధ్యం, ప్రజారోగ్యంపై మొదటి ప్రాధాన్యత వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంతల వెంకటేష్ నాయుడు, బండి విజయ్‌కుమార్ రెడ్డి, ఆకా దేవరాజులు, చిట్టిబాబు, యారం జవహార్ రాయల్, గుర్రం దేవరాజులు రెడ్డి, బండి లీలాప్రకాష్ రెడ్డి, పచ్చార్ల జగదీష్, జి.మహేష్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతలో ఆర్టీసీ సిబ్బందికి ఊరట..

### గ్లూకోస్‌డి, ఓఆర్ఎస్ పంపిణీ



తిరుపతి రవాణ ఏప్రిల్ 27 ప్రభాత వార్త

తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) కండక్టర్లు, డ్రైవర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, తిరుపతి కొత్తవీధికి చెందిన దాత కె. రామధోరై 120 గ్లూకోస్‌డి, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు.ఈ ప్యాకెట్లను జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. జగదీష్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి. విశ్వనాథ్ ఆధ్వర్యంలో, తిరుపతి డిపో మేనేజర్ కె. సురేంద్ర కుమార్ చేతుల మీదుగా తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్‌లో కండక్టర్లు, డ్రైవర్లకు పంపిణీ చేశారు.ఎండ వేడి కారణంగా సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చేసిన ఈ సహాయాన్ని అధికారులు అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సిబ్బంది ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

## శుభమ్ జరగాలి

తిరుపతిరూరల్,ఏప్రిల్ 27ప్రభాతవార్త:



తిరుపతి రూరల్ వేదాంతపురం పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పాలమంగళ చంద్ర నూతన గృహప్రవేశం జరిగింది. సోమవారం ఈ కార్యక్రమానికి తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి ,బ్యాంకు మాజీ డైరెక్టర్ రామ్ దాస్ ముని రామయ్య ,తిరుపాలరెడ్డి ముత్యాలయ్య ,రఘురాం రెడ్డి ,పురుషోత్తం రెడ్డి తదితరులు హాజరయ్యారు. శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

## శ్రీ రాజరాజేశ్వరి ఆలయం విస్తరణ దిశగా అడుగులు

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తున్న శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం మరింత విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. దేవాలయ నిర్వాహకులు తెలిపిన వివరాల మేరకు... అమ్మవారి అనుగ్రహంతో 2022 జూన్ 9న ఆలయం ప్రారంభించబడింది. అదే సంవత్సరం ఆరు నెలల తరువాత శ్రీ రాజరాజేశ్వరి గోశాల నిర్మాణం కూడా పూర్తి చేశారు. తదుపరి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 2024 ఫిబ్రవరి 9న శ్రీ కాశీ విశ్వనాథస్వామి, శ్రీ నందీశ్వర స్వామి, శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ బాలసుబ్రహ్మణ్యస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ గురు దత్తాత్రేయ స్వామి, శ్రీ గురు సత్యనారాయణమూర్తి స్వామి విగ్రాలతో పాటు నవగ్రహాల ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఇప్పటికే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వేదికగా నిలుస్తున్న ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడే విధంగా శ్రీ రాజరాజేశ్వరి మినీ కల్యాణ మండపం నిర్మాణాన్ని చేపట్టాలని ఆలయ కమిటీ నిర్ణయించింది.

## ఇంటి పన్నుపై రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ గ్రామపంచాయతీల పరిపాలనలో చేపట్టిన సంస్కరణలో భాగంగా మరొక ముందడుగు.ఇకనుండి గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా వారి ఇంటి పన్నును ముందస్తుగా చెల్లిస్తే ఐదు శాతం రాయితీని పొందవచ్చు. ఈ పథకం కేవలం మే 1 నుండి 30 వ తారీఖు వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు పై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. అరియర్ పన్నులు, యూజర్ ఛార్జీలు, పన్నేతర వసూల పై ఈ రాయితి వర్తించదు. జిల్లాలోని 4,06,422 మంది ఇంటి యజమానులకు డిమాండ్ నోటీసులు వారి రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు పంపడం జరిగింది, కావున కేవలం స్వర్ణ పంచాయితీ పోర్టల్ ద్వారా తమ ఇంటి పనులను చెల్లించి ఆన్లైన్ ద్వారానే రసీదు పొందవలసిందిగా తెలిపారు.

## మూతపడ్డ పెట్రోల్ బంకులు



దొరవారిసత్రం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : దొరవారిసత్రం మండల పరిధిలోని ఉన్న పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు మండల పరిధిలోని మూడు పెట్రోల్ బంక్‌లోను మూతపడడంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలను రైతులు ఆటో కార్మికులు ప్రజలు పెట్రోల్ బంక్ యాజమాన్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ కొరతలేదని చెబుతూనే ఉన్నాయి అయినా అయినా రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంకులు రోజు రోజుకీ మూతపడుతూనే ఉన్నాయి. ఈ సంఖ్య పెరుగుతూనే ఉంది కానీ ఎక్కడ చూసినా పెట్రోల్ బంక్ ముందు నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి.

## పెట్రోల్... డీజిల్ కొరత నో స్టాక్ బోర్డులు



నాయుడుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడడంతో నాయుడు పేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఎస్‌కేఎల్‌ఎస్ పెట్రోల్ బంక్ ఈ రెండు రోజులు పాటు వాహనదారుల కష్టాలును తీర్చింది. మరికొన్ని పెట్రోల్ బంకు లలో సోమవారం నుండి పెట్రోల్ బంకులు వద్ద వాహనదారులు బారులు తీరి పెట్రోలు మరియు డీజిల్ వచ్చినప్పటికీ వాహనాలలో పట్టించు కొనుటకు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్నామని వాహనదారులు కొంతమంది తెలియజేశారు. ఈ క్రమంలో సూళ్లూరుపేట ఆర్డిఓ నాయుడుపేట తహసిల్దార్ యువరాజ్, టౌన్ సీఐ వెంకటేశ్వర్లు నాయుడుపేటలో ఉన్న పెట్రోల్ బొంకులు అన్నిటిని పరిశీలించారు. అనంతరం వారిని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ పెట్రోలు డీజిల్ కొరత పై వాహనదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పెట్రోల్ బంకుల్లో కొరతపై యాజమాన్యాలు త్వరగతిన నేటితో సమస్య ముగిసేలా సత్వరమే సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు. మరి కొంతమంది వాహనదారులు ఈ సమస్య పూర్తిగా ఎప్పటికీ ముగుస్తుందో లేక లేదో అన్నట్లుగా వారి వారి అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఇబ్బంది పడుతున్న వాహనదారుల్లో గవర్నమెంట్ ఉద్యోగులు తమ విధులకు పెట్రోల్ లేని కారణంగా సరైన సమయానికి విధులకు చేరుకోలేక ఇబ్బంది పడుతున్నట్లుగా తెలియజేశారు.

## కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు



బాలాయపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : మండలంలోని జయంపు, బాలాయపల్లి లలో ఉన్న పెట్రోల్ బంకులను తహసిల్దార్ విజయలక్ష్మి తనిఖీ చేశారు. డీజల్, పెట్రోల్ నిల్వలను పరిశీలించారు. పెట్రోల్ డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించే పెట్రోల్ బంకుల డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## స్టాకు ఉంది కానీ...కొన్ని బంకుల్లో నో స్టాక్!



సూళ్లూరుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: అధికారులు ఒకవైపు పెట్రోల్, డీజిల్కొరత లేదని ప్రకటనలు జారీ చేస్తున్న మరోవైపు కొన్ని పెట్రోల్ బంకులు మాత్రం స్టాక్ ఉన్న నో స్టాక్ బోర్డులు పెడుతూ ప్రజలను అష్ట కష్టాలు పాలు చేస్తున్నారు. ఆదివారం నుంచి పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు కనిపిం చడంతో ద్విచక్ర వాహదారులు, రైతులు,పెట్రోల్, డీజిల్ ఆధారపడి జీవనం సాగించే పలువురు అవస్థలు పడ్డారు. అధికార యంత్రాంగం సూళ్లూరుపేట పరిధి లోని అన్ని పెట్రోల్ బంక్లను తనిఖీ చేసి ఆయిల్ కొరత లేదని ప్రకటించిన కొద్దిసేపటికి బంకులన్నీ ఆదివారం రాత్రి 9 గంటల పైన నో స్టాక్ బోర్డలతో దర్శనమిచ్చాయి. సోమవారం మధ్యాహ్నానికి పట్టణంలోని తాజ్ పెట్రోల్ బంకుకు డీజీలు,పెట్రోలు వచ్చిందన్న సమాచారంతో వాహనదారులు పెట్రోల్ బంక్ ముందు వందల సంఖ్యలో బారులు తిరారు. మరోవైపు అధికారులు పెట్రోల్ బంకుల్లోని స్టాకును బహిరంగంగా ప్రకటిస్తూ పెట్రోల్ కొరత లేదంటూ ప్రచారం చేశారు.కాగా సార్ వై జంక్షన్ లోని ఇల్లు ఆయిల్ పెట్రోల్ బంకులో అధికారుల లెక్కల ప్రకారం పెట్రోల్ 3000 లీటర్లు డీజిల్ 3000 లీటర్లు ఉందని ప్రకటన చేసినప్పటికీ ఆ బంకులో మాత్రం పెట్రోల్, డీజిల్ పట్టకుండా నో స్టాక్ బోర్డు పెట్టేసారు. అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకొని పెట్రోల్ బంకుల్లో ప్రజలకు స్టాక్ ఉన్నంతవరకు పెట్రోల్, డివిజన్‌ను పట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జాతర కార్యక్రమానికి గ్రామ పెద్దలతో సమన్వయ సమావేశం



నాయుడుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా నాయుడుపేట గ్రామదేవత శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవ విజయవంతానికి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సర్వసభ్య సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. జాతర మహోత్సవంలో భాగంగా పడమటి వీధిలోని కుమ్మరమిట్ట అమ్మవారి ప్రతిమ బయలుదేరింది. మొదలు అలంకరణ చేసుకొని సత్రం పై ఊరేగి గుడి దగ్గర చలువ పందిల్లులో కొలువై చివరిగా రాజగోపాలపురంలో నిమజ్జనం చేసే వరకు జరుగు ఘట్టాలపై కులంకుశంగా చర్చించారు. పడమటి వీధిలోని అంకాలమ్మ దేవాలయం నుంచి, అగ్రహారం పేటలోని వెంకటేశ్వర స్వామి గుడి నుంచి, రాజగోపాలపురంలోని యాదవుల సంక్షేమ సంఘంలో గంగపెట్టే సారె కార్యక్రమాలపై నిశితంగా మాట్లాడారు. గ్రామ పెద్దలు ఆకుల కుబేరుమని తన కుమార్తె ఎన్నారై కార్తీక్ లాస్య మనువడు అభిమన్యు పేరు పై ఆలయ నిర్మాణానికి రెండు లక్షల 700 రూపాయలు విరాళంగా ఇస్తానని తెలిపారు. జాతర రోజున గాదిరెడ్డి గోపి బిఎల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 1500 మందికి పైగా చివరి రోజున భక్తులకు చికెన్ బిర్యాని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పడమటి వీధిలో జాతరలో భాగంగా ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు నల్లబోతుల నాగరత్నం వారసులు నల్లబోతుల రామారావు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. త్వరలో ఆలయ నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ హయాంలో శ్రీకారం చుడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో విన్నమాల పెద్దకాపు అరవ భూమి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు 786 రఫీ, ఆలయ చైర్మన్ నాన్నబాల సుబ్బారావు, ఎండోమెంట్ ఈవో నవీన్ కుమార్, నాయుడుపేట టౌన్ ఎస్ఐ శివశంకర్, తాసిల్దార్ యువరాజ్, కమిటీ సభ్యులు వినుకొండ ధనంజయ, భాను శెట్టి, చిట్టిబాబు కట్టా వెంకట రమణారెడ్డి, పసల గంగా ప్రసాద్, అట్ల కృష్ణారావు, సుజాతమ్మ, అరగొండ రేవతి, కోపోళ్ల బన్విత, ముసులూరు కమలాకర్, పడమట వీధి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్న కేశవ ఆలయంలో ధ్వజారోహణం



శ్రీకాళహస్తి రూరల్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశం ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి అంకురార్పరణ జరిగింది. సోమ వారం ఉదయం ఆలయంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం ఆలయంను నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది.మామిడి తోరణాలు, అరటి చెట్లతోనూ, విద్యుత్ తోరణాలతో ముస్తాబు చేసారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలం కరణలతో దేదీప్యమానంగా తీర్చి దిద్దారు. ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన అనుబంధ ఆలయాలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారు.ఆలయ సంప్రదాయంతో స్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహించిన తరువాత ఆలయంలో కలశస్థాపన చేశారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు ఆలయం తరపున స్వామి అమ్మవార్లకు సారె అందించారు. కాగా గ్రామం నుంచి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ప్రత్యేకంగా సారెను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామి అమ్మవార్లకు అందించారు.

**శాస్త్రోక్తంగా పూజలు: ధ్వజారోహణం:**

స్థానిక ఆలయ అర్చకులు జనార్ధన్ శర్మ సారధ్యంలో ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వారి సహాయకులు వేదమంత్రాలను పఠిస్తూండగా ఆలయం తరపున ఎఇఒ హేమామాలిని, గ్రామానికి చెందిన కృష్ణయ్య, మునిరెడ్డి, జనార్ధ న్‌శర్మలు హాజరు కాగా ఆలయ ఇన్‌చార్జి లక్ష్మయ్య,దుర్గాప్రసాద్‌లు పర్యవేక్షిం చారు. వేదపండితుడు అర్ధగిరి స్వామి వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ అర్చకులు కలశ స్థాపన జరిపిన తరువాత స్థానిక సంప్రదాయంమేరకు ధ్వజా రోహణం నిర్వహించారు. తరువాత మూల విరాట్టుకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు జరిపారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. తరువాత స్వామి అమ్మవార్లను హంసవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు.

## ప్రజా సమస్యలు పరాష్కరించడానికే పిజిఆర్‌యస్

**నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్**



నింద్ర,ఏప్రెల్ 27 ప్రభాతవార్త : ప్రజాసమస్యలు పరిష్కరించడానికే పిజిఆర్‌యస్ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించినట్లు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తెలిపారు.సోమవారం మండల యంపిడిఓ కార్యాలయంలో పిజిఆర్‌యస్ కార్యక్రమాన్ని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రారంభించినారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రీ సర్వే నిర్వహించినప్పుడు ఏలాంటి తప్పులు చేయకుండా చర్యలు తీసుకొవాలని తెలిపారు.ప్రజల నుంచి అర్జీలు స్వీకరించినప్పుడు ఎలాంటి పక్షపాత దోరణి వహించకుడదని అన్నారు.ఈరోజు పిజెఆర్‌యస్ ద్వారా 97 అర్జీలు స్వీకరించినారు.ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ సమిత్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎవరి దగ్గర ఫైల్ పెండింగ్‌లో వున్నయో వాటిని ఎమ్మార్వో క్షేత్రస్థాయిలో పరిశీలించుకుని వాటి నివేదికలను సిద్దం చేసుకొవాలని ఆదేశించినారు. విఆర్‌ఓలు, కార్యదర్శిలు తమ గ్రామస్థాయిలో పారదర్శికంగా,పక్షపాతం లేకుండా సమస్యలను పరిష్కరించాలని, గతంలో జరిగిన లోపాలను వుండకూడదని సూచించారు.చిన్న సమస్యలను స్థాయిలోనే పరిష్కరించగలిగితే పెద్ద సమస్యలు రాకముందే నియంత్రించ వచ్చునని పేర్కొన్నారు.గ్రామాలలో మండల సర్వేలు,విఆర్వోలు భూసమస్యలను పరిస్కరించడంలో కీలక పాత్ర పోషించాలని ఆదేశించారు.రీసర్వే నిర్వహించినప్పుడు పారదర్శికంగా మీరు నిర్వర్తించాలని ఆదేశించారు.ఈరోజు స్వీకరించిన వినతులలలో రెవిన్యూ సమస్యలపై ప్రజలు వినతులు అందజేసారని తెలిపారు.సర్వే చేసినప్పుడు అర్జీదారుడికి ఎండార్స్ మెంట్ ఇవ్వాలి.క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు గ్రామసభ నిర్వహించి రీ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. నగరి, నింద్ర, విజయపురం, కార్వేటినగరం,పాలసముద్రం మండలలో రీ సర్వే పనులు వేగవంతం చేయాలని కొప్పేడు ప్రాంతాలలో రీ సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆరోజు స్వీకరించిన వినతులను 14రోజులలోపు పరిష్కరించాలని అందుకు ఆర్డీఓ నివేదిక సిద్దం చేయాలని ఆదేశించారు.గ్రామసచివాలయం వారిగా జాబితా సిద్దం చేయాలని ఆదేశించారు,అనంతరం ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ గ్రామ రెవిన్యూ అధికారులు రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని పేర్కోన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పిజెఆర్‌యస్ కార్యక్రమం ద్వారా ప్రజల సంతృప్తి స్థాయి 90శాతం వుండే విధంగా కార్యక్రమాలు అమలు చేయుచున్నదని అన్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్,ట్రైనింగ్ కలెక్టర్ వెంకటేష్,నగరి ఆర్డీఓ అనుపమ యంపిడిఓ శివప్రసాద్‌వర్మ, తహశీల్దారు ఈశ్వర్,డిఆర్‌ఓ మోహన్‌కుమార్,యంపిపి రెడ్డివారి భాస్కర్‌రెడ్డి,సింగల్‌విండో చేర్మన్ పేరం వెంకటేశ్వరరావు, మాజీ శ్రీశైలం బోర్డు చేర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి,నాయకులు ధశరధ వాసు తదితరులు పాల్గోన్నారు

## దేశంలోనే మోడల్ మున్సిపాలిటీగా కుప్పం

**- వచ్చే నెలలో రోడ్డు విస్తరణ పనులు.. మాకు అభివృద్ధి ముఖ్యం - ప్రజలకు జరుగుతున్న మంచిని చూడండి .. యుద్ధప్రాతిపదిన తాగునీటి సమస్య పరిష్కారం -- ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



కుప్పం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం దేశంలోనే మోడల్ మున్సిపాలిటీగా రూపుదిద్దుకుంటోందని ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ సింగపూర్ సంస్థ సుర్బానా జురాంగ్‌చే కుప్పం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. ఇటీవలే 30కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశామన్నారు. డికెపల్లి వద్ద 2కోట్లతో వంతెన నిర్మించడం జరుగుతుందన్నారు. 10కోట్లతో కుప్పం జమీ ందారు పార్కు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జూన్‌లో సిఎం చంద్రబాబు పార్కును ప్రారంభించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 22కోట్లతో డ్రైన్ల నిర్మాణాలు ప్రారంభించామన్నారు. కుప్పం ప్రధాన రహదారి నేతాజీ రోడ్‌లో మూడో రీచ్ విస్తరణ పనులు శ్రీ తిరుపతి గంగమ్మ జాతర ముగిశాక చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఆర్అండ్‌బి అధికారులు ఎస్టిమేట్లు పూర్తి చేశారన్నారు. 60అడుగుల మేర రోడ్డు విస్తరణ జరుగుతుందన్నారు. డిమాండ్ నోటీసులు త్వరలోనేఅధికారులు అందిస్తారన్నారు. కుప్పంలో ఆర్టీసీ బస్‌స్టేషన్, షాపింగ్‌మాల్‌లను కూడా పిపిపి విధానంలో నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు. 15ఎకరాల్లో నూతన డిపో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కుప్పం మున్సిపాలిటీ ప్రభుత్వ పథకాల అవగాహన కల్పించడంలో రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందని ఇందుకు కృషి చేసిన కమీషనర్ శ్రీనివాసరావు, పాలకవర్గం, అధికారులను అభినందించారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో మంచినీటి సమస్య ఎక్కడైనా ఉంటే యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. అభివృద్ధి విషయంలో తాము పార్టీలు చూడమని తమకు అభివృద్ధి ముఖ్యం అన్నారు. ప్రజలకు జరుగుతున్న మంచిని చూడండి : కుప్పంలో ప్రజలకు జరుగుతున్న మంచి, అభివృద్ధిని వైకాపా సభ్యులు చూడాలని ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల సూచించారు. వైకాపా కౌన్సిలర్ హఫీజ్ తమకు తెలియకుండా కొత్తపేట కాంప్లెక్స్ పగలగొట్టారని, కౌన్సిలర్లు చేసిన పనులకు బిల్లులు రావాలని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పందించి ఆ ప్రాంతంలో మహిళలు, విద్యార్థినులు తాము పడుతున్న ఇబ్బందులు తమ దృష్టికి తెచ్చారని అందుచేత పగలగొట్టి ఆ స్థలాన్ని డిఎస్పీ, ఆర్డీఓ కార్యాలయ నిర్మాణాలకు కేటాయించామన్నారు. డంపింగ్ యార్డు స్థలంలో పార్కు నిర్మించడం జరుగుతుందన్నారు. అన్నీ తెలిసి మాట్లాడాలని చూడడం సబబుకాదని సూచించారు. కౌన్సిలర్ జాకీర్ మాట్లాడుతూ గత మూడేళ్ల క్రిత ం అన్నీ చెప్పే చేశారా అంటూ ప్రశ్నించారు. అనంతరం పలు ప్రతిపాదనలను కౌన్సిల్ ఆమోదించడంతో సమావేశం ముగిసింది. సమావేశంలో కమీషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇఓ

కాణిపాకం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం గోశాలను ఇఓ పెంచల కిషోర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు వేసవి కాలంలో ఎప్పడికప్పుడు దాణా, పశుగ్రాసం, నీరు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఎండ తాపానికి వేడి ఉపశమనానికి గోశాలలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో పాటు గోశాలను పరిశుభ్రంగా వుంచాలని తరచూ పశువైద్యులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఇ వెంకటనారాయణ, సూపరిటెండెంట్ వాసు, ఎఇఒలు శివాంజనేయులు, పవన్, గోశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులు మాయాజాలం - ఇబ్బందులు పడుతున్న వాహనాదరులు

పూతలపట్టు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: మండలంలో పెట్రోల్, డీజల్ కొరత తీవ్రంగా మారింది. మండలంలోని పలు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ లేదంటూ పలు పెట్రోల్ బంకులు మూసివే యడం జరిగింది పలు బంకులలో ద్విచక్ర వాహనంకి 2 లీటర్లు కార్లుకు 10 లీటర్లు లారీ, బస్సు లాంటి వాహనాలకు 50 లీటర్లు పెట్రోల్, డీజెల్ పడుతన్నామని పెట్రోల్ బంక్ యజమానులు చెపుతున్నారు వాహనదారులు పెట్రోల్, డిజెల్ లిమిట్‌గా ఉండడంతో వాహనాలు ఎక్కడ ఆగిపోతాయాన్ని భయందోలనతో వాహనాలు నడుపుతున్నామని వాహానాలు నడిపే వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ పై వాహనాలు నిలిచిపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు చెపుతున్నారు. సరఫరా సమస్యలు త్వరలో పరిష్కరించాలని వాహనదారులు అధికారులు కోరుతున్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలే...తొలి ప్రాధాన్యత

**-పిఎన్‌జి సిఓ సభ్యుడు చిట్టిబాబు**



తిరుపతి,ఏప్రిల్ 27ప్రభాతవార్త: పెట్రోలియం న్యాచురల్ గ్యాస్ రెగ్యులటరీ బోర్డు సి.ఓ సభ్యుడుగా సామాజిక వేత్త పి.చిట్టిబాబును నియమించారు. ఈ మేరకు పెట్రోలియం న్యాచురల్ గ్యాస్ రెగ్యులటరీ బోర్డు కార్యదర్శి అంజనకుమార్ మిశ్రా ఉత్తర్వులు జారీచేశారు. రెండు సంవత్సరాలు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. వినియోగదారులకు మెరుగైనా సేవలు అందించడమే తొలి ప్రాధాన్యత అని తెలిపారు. వినియోగదారులకు గ్యాస్ సంబందిత విషయాలు మీద అవగాహానా సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ సిబ్బంది వరదరాజులు, రాజ్యలక్షి ్మ, భారతి, ఉమ, మహిళా విభాగపు ప్రాజెక్ట్ మేనేజర్ షాలిని, వివిధ సంస్థల నుండి ప్రెసిడెంట్ అమర్నాథ్, పరివర్తన సంస్థ, ఒ ల్ ఎం స్ సంస్థ నాగమని, గ్రేట్ విషన్ సంస్థ ప్రెడిడెంట్ బాబు తదితరులు హర్షం వ్యక్తం

# సూళ్ళూరుపేట డివిజన్

## ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమం



వాకాడు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: వాకాడు మండలం వాకాడు శ్రీచెన్న కేశవ స్వామి దేవాలయ కమిటీ భక్త బృందం సోమవారం తిరుమల కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గొప్ప భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ భజన కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దాదాపు 30 మంది గాయని గాయకులు, భక్తులు పాల్గొనడం, స్వామి వారి సంకీర్తనలతో తిరుమల కొండపై తమ గానాన్ని వినిపించి టిటిడి అధికారులచే శభాష్ అనిపించారు. మరొకసారి శ్రీ చెన్నకేశవ స్వామి కమిటీ భక్త బృందానికి తిరుమల కొండపై అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు హామీ ఇచ్చారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



పెళ్లకూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడంతోపాటు విద్యా విధానంలో సమూల మార్పులను తీసుకుని వచ్చి ప్రభుత్వ బడులను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిలపాలన్న ధ్యేయం తో ప్రభుత్వం బడి పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని చేపట్టింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం కొత్తగా బడిలో చేరాలనుకుంటున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ బడులలో ప్రస్తుతం ఉన్నటువంటి సదుపాయాలు వివరిస్తూ విద్యా విధానంలో వచ్చిన మార్పులను తెలియజేస్తూ వారిని ప్రభుత్వ బడులలో చేర్పించేలా ఒప్పించడం. ఈ కార్యక్రమాన్ని మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్‌తో కలిసి మండల విద్యాశాఖ అధికారులు ఎం. శంకరయ్య, పి. కస్తూరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఎంఆర్టీలు, ఎంఆర్‌సి సిబ్బంది అందరూ కలిసి తొలిత ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ నుంచి బడి ఈడు పిల్లల జాబితాను తీసుకుని మండలంలోని చిల్లకూరు, దొడ్ల వారి మిట్ట, దిగివచావలి, శిరసానంబేడు, కొత్తూరు, భీమవరం, అక్కగారి పేట, నెల బల్లి గ్రామాలలో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ బడులు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు సంచి. కృష్ణయ్య తెదేపా సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, చైతన్య కృష్ణారెడ్డి, చాగాణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ సిబ్బంది ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



సూళ్లూరుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: సుళ్లూరుపేటలోని లైన్స్ క్లబ్, షార్ వారి సహాకారంతో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆర్ టిసి బస్టాండ్ వద్ద షార్ సెంటర్ మాజీ సీనియర్ స్టోర్స్ ఆఫీసర్, లయన్ మెంబర్ లేట్ యం.నరసింహారావు వర్ధంతి సందర్భ ంగా వారి సతీమణి పద్మావతి కుటుంబ సభ్యుల దాతృత్వంతో అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమం నెల్లూరు జిల్లా రీజియన్ సెక్రటరీ ఆదిశేషారెడ్డి, ప్రెసిడెంట్ లలిత, సెక్రటరీ అరుణ కుమారి, లయన్ సభ్యులు రాధాక్రిష్ణ రావు ఆర్అప్పారావు, మధుసూదనరెడ్డి, హేమలత, పిజేసీరెడ్డి, మురళీధర్, వివి శివకుమార్, సంగీత, దాత కుటుంబ సభ్యులు యం. శ్రీనివాస రావు, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## షార్‌లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు




సూళ్లూరుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో జాతీయ అగ్నిమాపక వారోత్సవం -2026 ముగింపు కార్యక్రమాన్ని స్థానిక బ్రహ్మప్రకాష్ హాల్‌లో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కే.పీ. సత్యమూర్తి, శాశ్వత సభ్యులు, తమిళనాడు అగ్నిమాపక కమిషన్, తమిళనాడు ప్రభుత్వం నుండి ఆహ్వానించారు. ఆయన ప్రసంగంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రమాదాలు జరగకుండా ఎలా ముందస్తు చర్యలు పాటించాలనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరియు ఉద్యోగుల కోసం వివిధ పోటీలు షార్ అగ్నిమాపక విభాగం నిర్వహించారు. పోటీలలో గెలుపొందినవారికి బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షార్ డైరెక్టర్ పద్మకుమార్, అసోసియేట్ డైరెక్టర్ ముత్తు చెలియన్, కంట్రోలర్ జి. రమేష్ బాబు, డీడీలు, మేనేజర్లు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం



సూళ్లూరుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో నిర్వహిస్తున్న ఆరాధన ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోవింద మ్మలకళ్యాణ మహోత్స వాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. చిట్టేటి పెరుమాళ్ళు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బట్ట సుబ్రహ్మణ్యం, చంగయ్య, చిట్టేటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## సుళ్లూరుపేటలో 489వ నేత్రదానం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ఆచార్య భరద్వాజ సేవా సంస్థకు సోమవారం 489వ నేత్రదానం అందింది. సూళ్ళూరుపేట, పరమేశ్వరి నగర్ వాస్తవ్యులు రుద్రపాటి భాను ప్రసాద్ (58) మరణానంతరం వారి కార్నియాలను, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించి నెల్లూరు ఏ.సి.సుబ్బారెడ్డి ప్రభుత్వ కంటి వైద్యశాలకు పంపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

**తెలంగాణ బిజెపి చీఫ్ రామచంద్రరావుకు**

## శ్రీవారి చిత్రపటం బహుకరణ



తిరుచానూరు,ఏప్రిల్ 27ప్రభాతవార్త:బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు సోమవారం ఉదయం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు బిజెపి నాయకులు ఆలయం ముందు స్వాగతం పలికారు, ఆలయ అధికారులు అమ్మవారి దర్శన ఏర్పాట్లును చేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపల ఆయనను బిజెపి నాయకులు రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గుండాల గోపీనాథ్‌రెడ్డి,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు అజయ్ కుమార్,బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు,రాష్ట్ర వైద్య విధాన మండలి చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రావు, బీజేపీ నాయకులు శివ రాయల్ డాక్టర్ బండ్ల సోమేష్, మిట్టపల్లి బ్రహ్మానందరెడ్డి,అశోక్ శ్రీవారి చిత్రపటం బహుకరించారు.




# తిరుపతి డివిజన్

## రేణిగుంట మండలానికి నీటి సమస్య ఉండదు....

### బొజ్జల సుధీర్ రెడ్డి

### కొత్తపాలెం గ్రామం నందు ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం.

..రేణిగుంట ఏప్రిల్ 27 ప్రభాతవార్త

భవిష్యత్తులో రేణిగుంట మండలానికి నీటి సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం ఎల్లమండ్యం పంచాయితీ కొత్తపాలెం గ్రామం నందు మల్లాడి డ్రగ్స్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తిరుపతి పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. రేణిగుంట మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలంతా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాన్స్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ కింద రేణిగుంటకు త్వరలో 15 కోట్ల నిధులతో సమ్మర్ స్టోరేజ్ వాటర్ ప్లాంట్ వస్తుందన్నారు . రేణిగుంట మండలానికి నీటి సమస్య లేకుండా చేస్తామని తెలిపారు. ప్రజలు ఒక బొట్టు నీరు కూడా వృధా చేయకుండా నీటి నిల్వలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చాలా ఆర్వో వాటర్ ప్లాంట్లు ఉన్నాయన్నారు. రేణిగుంట పట్టణానికి తలమానికమైన మంచినీళ్లకు గుంటను టీటీడీ నిధులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైల్వే అండర్ బ్రిడ్జి మూత వల్ల రేణిగుంట, చుట్టుపక్కల గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించామని రైల్వే అధికారులతో చర్చించి సమస్య తీరుస్తామన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాం ప్రసాద్, ఎంపీడీవో రవిచంద్ర, డిప్యూటీ ఎంపీడీవో ప్రభురావు, పంచాయితీ కార్యదర్శి సుజాత, మాజీ జెడ్పిటిసి లీలావతి, మహిళా నేత పుమణి ,రూరల్ సీఐ మంజునాథరెడ్డి, ఎస్సై హరీష,



ఏపీ ఎస్పీడీసీఎల్ సబ్ డివిజనల్ ఇంజనీర్ రమేష్ బాబు, రూరల్ ఏఈ మల్లికార్జున, అర్బన్ ఏఈ పుణ్యకోటి టిడిపి తిరుపతి పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రమణ్యరెడ్డి, రేణిగుంట మండల పార్టీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, రేణిగుంట క్లస్టర్ ఇంచార్జ్ డి పుష్పనాదం, కరకంబాడి క్లస్టర్ ఇంచార్జి బుజ్జి నాయుడు, టిడిపి ప్రముఖ నేత మాజీ ఎంపీటీసీ నాగ సుబ్రహ్మణ్యం రెడ్డి, తూకివాకం మాజీ సర్పంచి భాస్కర్ యాదవ్, పార్టీ సీనియర్ నేతలు రామస్వామి, ఎస్సీ నాయకులు నెల్లూరు సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ ఉదయ భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, అన్నాసంపల్లి సీనియర్ నాయకులు నాద ముని రెడ్డి, యూనిట్ ఇంచార్జి ముచ్చెలి భాస్కర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యమైన చెరువు మట్టి తరలింపు....

### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం...

### నిద్రమత్తులో..అటు రెవెన్యూ ఇటు ఇరిగేషన్ అధికారులు...



ఓబులవారిపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కల్లా అత్యంత విలువైన నాణ్యత కలిగిన మట్టి ఏదైనా ఉందంటే ఓబులవారిపల్లి మండలంలోని పంచాయతీలో ఉన్న జిల్లేలు మడక చెరువులు నాణ్యతకు గ్రావిటీకి ఏ గ్రేడ్ మట్టిగా చెప్పుకోవచ్చు అటు ఇటుకులు బట్టిలకు ఇటు. పంట పొలాలకు ఎంతగానో ఉపయోగపడే ఈ మట్టిని అక్రమంగా మట్టి మాఫియా రెచ్చిపోతూ అధికారులకు ముడుపులు అందించి అటు రాజకీయ నాయకులు రెవెన్యూ అధికారులు లోపాయి కాల ఒప్పందాలు కుదుర్చుకొని విలువైన చెరువు మట్టిని కొల్లగొడుతున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు అంతేకాకుండా వేసి వస్తే ఎక్కువగా దాదాపు అయిదారు అడుగులు లోతులు కొయ్యలు తవ్వి మట్టిని అటు ట్రాక్టర్ల ద్వారా ఇటు వాలు వాళ్లకు సంబంధించిన పెద్ద పెద్ద ట్రిప్పర్ల ద్వారా యంత్రాలతో జెసిపిలు హిటాచిలు సహాయంతో మట్టిని లోడ్ చేయించి ఒక్కో ట్రిప్పు మట్టి 3000 నుంచి 4000 రూపాయలు క్రయ విక్రయాలు. జరుగుతున్నాయని తెలుస్తోంది ఏది ఏమైనా మట్టి మాఫియా రెచ్చిపోతూ అంతా మా ఇష్టం అడిగే వారు ఎవరు అనే నినాదంతో ముందుకు సాగుతూ మట్టిని కొల్లగొడుతున్నారని అటు ముదినేపల్లి గ్రామస్తులు మరియు ఒడ్డుపల్లి గ్రామస్తులు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా గొంతులో తవ్వడంతో అటు పశువులు చిన్నపిల్లలు ఈతకు వెళ్లి పలుమార్లు కొందరు మృత్యువాత కూడా పడ్డారని విమర్శిస్తున్నారు ఇప్పటికైనా మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కొలువురు మేధావులు అధికారులు కోరుతున్నారు

## విద్యుత్ సమస్యలకు సత్వర పరిష్కారం



చిట్వేలి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : రైతులకు,గృహ విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కార దిశగా పుల్లంపేట, పెనగలూరు మండలాలను కలుపుకొని చిట్వేలి కేంద్రంగా నూతన ఏడి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయానికి సమీపాన అద్దె భవనంలో ఏడి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇకపై విద్యుత్ సమస్యలకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు పనిచేస్తారని అధికారి గంగాధర్ రెడ్డి తెలిపారు. మండల టిడిపి బాధ్యుడు కాకర్ల నాగార్జున ఈ సందర్భంగా విద్యుత్ అధికారులను శాలువాతో సత్కరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు తక్షణమే విద్యుత్ సేవలను అందించే దిశగా కార్యాలయాన్ని, అధికారులను నియమించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో సేవలు అందించాలని కాకర్ల అధికారులను కోరారు. కార్యక్రమంలో అధికారులు డిఈఈ బాలాజీ, ఏఈ చలపతి, పుల్లంపేట ఏఈ కుమార్ నాయుడు, పెనగలూరు ఏఈ ఓబుల్ రెడ్డి,టిడిపి నాయకులు రామాంజనేయులు నాయుడు, ఎస్ పి ఎస్ అధినేత నరేష్ బాబు, మూడు మండలాల విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పంతగాని అన్నదానం...



రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఆయన సతీమణి డాక్టర్ నీలిమ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కోడూరు పట్టణంలోని చిట్వేల్ రోడ్డు నందు గల అన్నా క్యాంటీన్ నందు సోమవారం ఉదయం, మధ్యాహ్నం దాదాపు 1000 మందికి పంతగాని ఆదేశాలతో ఆయన అభిమానులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్ హేమరాజ్, పోతురాజు సుమన్,అమర్,ఎం శంకరయ్య,మల్లెం హేమంత్, కస్తూరి దినేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్ళ పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే ఆదిమూలం

### న జిల్లా కలెక్టర్‌కి ఎమ్మెల్యే ఆదిమూలం వినతి



కేవీబీ పురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేవీబీ పురంలో నిత్యం సుమారు 350 మంది పేషెంట్లు వస్తున్నారని, అదనంగా గదులు మంజూరు చేయాలని మండల కేంద్రంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గృహాన్ని పునఃప్రారంభించాలని, సత్యవేడు నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల జాప్యంపై ఎమ్మెల్యే ఆదిమూలం సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీబీ పురం మండలంలో టీటీడీ కల్యాణ మండపం స్థలానికి సంబంధించి ఎంఆర్‌వో స్థాయి నుంచి ఫైల్ సిద్ధంగా ఉందని, దానిని త్వరగా టీటీడీ ఈవోకు పంపాలని కోరారు. పిచ్చాటూరు మండలం వేలూరులో రద్దు చేసిన బినామీరేషన్‌షాపుని మళ్లీ వెలుగు డిపాల్ట్ గ్రూపుకు ఇచ్చేందుకు తహసీల్దార్ అనుమతి ఇస్తున్నారని, దానిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీఎన్ కండ్రిగ మండలం కాంపాళెంలో 29 సెంట్ల ప్రభుత్వ భూమిని ఒక వ్యక్తి పెన్సింగ్ వేసి ఆక్రమించారని, గతంలో చెప్పినా చర్యలు తీసుకోలేదని వెంటనే దానిని తొలగించి పేదలకు న్యాయం చేయాలన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో హాస్టళ్ళ భవనాలు రిపేర్లు చేసిన కాంట్రాక్టర్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే ఇప్పించాలని ఆయన కలెక్టర్‌ని కోరారు. అదే విధంగా మండలాల్లో ఖాళీగా ఉన్న వంట మనుషులు, స్వీపర్, వాచ్‌మెన్ పోస్టులకు సంబంధించి 12 మంది పేర్లు ఇచ్చామని, కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఆ ఉత్తర్వులను త్వరగా జారీ చేయాలని విన్నవించారు. సత్యవేడు సీహెచ్‌సీ ఆస్పత్రి నుంచి ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై వెళ్లిన నలుగురు సిబ్బందిని తిరిగి వెంటనే సత్యవేడుకి రప్పించాలని కోరారు. సమస్యలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 303 అర్జీలు

తిరుపతి కలెక్టరేట్ , ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిరక్ష్య వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిరక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి.ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు రోజ్ మాండ్, అనురాధ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.డి.కుమార్

నాగలాపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



నాగలాపురం గ్రామానికి చెందిన మాజీ క్లస్టర్ ఇన్‌చార్జి ఎం.డి.కుమార్‌కి తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పదవిని కట్టపెట్టడం జరిగింది. ఆదివారం తిరుపతిలోని రామ్‌తులసి కల్యాణ మండపంలో సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ సుబ్రహ్మణ్యంరాజు, నాగలాపురం మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్, జాన్సన్, చాన్ బాషా, ఐ టీడీపీ నాగలాపురం మండల అధ్యక్షుడు కె.వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అమరావతి ప్రభువు వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయింతి



నింద్ర,ఎప్రెల్ 27 ప్రభాతవార్త : అమరావతి ప్రభువు వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు 266వ జయింతిని అత్యంత ఘనంగా సోమవారం మండలయంపిడిఓ కార్యలయంలో జిల్లా కలెక్టర్ సమిత్‌కుమార్ నిర్వహించినారు. ఈసందర్బంగా కలెక్టర్ సమిత్‌కుమార్,నగరి ఎమ్మెల్యే గాలి బానుప్రకాష్ జ్యోతి ప్రజ్వలన గావించినారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు ప్రజాహిత పాలన,దార్మికత అభివృద్ధి దృక్పథం నేటి తరాలకు మార్గదర్శికమని పేర్కొన్నారు.సమాజ సంక్షేమం కోసం ఆయన చూపిన దారిని అనుసరించడం అవసరమని తెలిపారు.వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు 27 ఏప్రెల్ 1761 నుండి 17 ఆగష్టు 1817 ఆంద్రదేశ చరిత్రలో అపూర్వమైన జమిందారు పరిపాలనలో దిట్ట అన్నారు.గుంటూరు,క్రిష్ణా ప్రాంతాలను సమర్దవంతంగా పరిపాలిస్తు శాంతిభద్రతలను భలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని పొందారని చెప్పారు.

## మే 5 నుండి 13 వరకు

## శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:..

మే 5 తేదీ నుంచి 13 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు, జె సి ఆర్. గోవిందరావు, తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానం బోర్డు ఛైర్మన్ ఎన్. మహేష్ యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బ్యూటిఫికేషన్ మరియు గ్రీనరీ కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ లతో కలసి తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 5 తేదీ నుంచి 13 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరకు వేలాదిగా భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీకి తగినట్లు సౌకర్యాలను కల్పించాలన్నారు. అలాగే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా దర్శన సౌకర్యాలు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈ ఏడాది సమర్థవంతంగా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతర సందర్భంగా శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్యూ లైన్ నియంత్రణ, పట్టణంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వాటిని కంట్రోల్ రూంతో అనుసంధానం చేసుకుని పర్యవేక్షి ంచాలన్నారు. పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచాల న్నారు. తాగునీరు, మజ్జిగ అందించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ఫైర్ సేఫ్టీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం తదితర అంశాలపై ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శానిటేషన్, మొబైలు పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాతర సందర్భంగా తిరుపతి పట్టణంలో పండుగ వాతావరణం ప్రతిబింబించేలా విద్యుదీకరణ, పుష్పాలంకారణ చేపట్టాలని టిటిడి అధికారులకు సూచించారు. సామాన్య భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వివిఐపి లకు ఉదయం 6 నుండి 8, మద్యాహ్నం 3 నుండి 5 గం. ల మధ్య దర్శనానికి అవకాశం కల్పించడం జరిగిందని ఆ సమయం లోనే వారు దర్శనానికి రావాల్సి ఉంటుందన్నారు. తాతయ్య గుంట గంగమ్మ దేవస్థాన బోర్డు మెంబర్లకు ప్రత్యేక ఐడి కార్డులు జారీ చేయాలన్నారు. విశ్వరూప దర్శనం రోజున అమ్మవారిని తీర్చిదిద్దే సాంప్రదాయ వంశీకులు మరియు పేరంటాళ్లకు ప్రత్యేక డ్రెస్ కోడ్ ను రూపొందించి ఇవ్వాలన్నారు. పట్టణ ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలతో అమ్మవారి ప్రతిమలను రూపొందించి ఆర్చ్ లుగా ఏర్పాటుచేయాలన్నారు. జాతర నిర్వహణ విజయవంతంగా జరిగేలా ఒక ప్రత్యేక వాట్స్ అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు, దేవస్థానం ఛైర్మన్, ఇతర అధికారులు ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనల మేరకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ గంగ జాతరలో భక్తులు తొందరగా, సరళంగా అమ్మవారి దర్శనం చేసుకుని వెళ్ళేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారికి పొంగల్లు సమర్పించే వారికి ప్రత్యేక దారి ఏర్పాటు చేయాలన్నారు. పొంగల్లు పెట్టేందుకు ఒక ప్రదేశాన్ని నిర్దేశించాలన్నారు. టిటిడి వారిని సంప్రదించి బ్యాటరీ వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నడవలేని భక్తులకు వీల్ చైర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బ్యారికేడింగ్ సక్రమంగా ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షి స్తూ క్యూలైన్ లను నిర్వహించాలన్నారు. పోలీస్, రెవెన్యూ ఇతర శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకుని గంగ జాతరను విజయవంతం చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికలు రూపొందించి పాత్రికేయుల ద్వారా ప్రజలకు తెలియజెప్పాలన్నారు. తాతయ్య గుంట గంగమ్మ దేవస్థాన ఛైర్మన్ ఎన్. మహేష్ యాదవ్ మాట్లాడుతూ అధికార యంత్రాంగం సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని కోరారు. సెంట్రల్ పార్క్ నుండి తుడా కార్యాలయం వరకు చలువ పందిల్లు, పెండాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆలయ కమిటీని ఏర్పాటు చేసినందున జాతర నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

### గంగమ్మ జాతర ఉత్సవములు వివరాలు

..మే 5 మంగళవారం చాటింపు, 6వ తేదీ బుధవారం బైరాగి వ్నేష, 7 వ తేది గురువారం బండ వ్నేష, 8వ తేది శుక్రవారం తోటి వ్నేష, 09 వ తేది శనివారం దొర వేషం, 10 వ తేదీ ఆదివారం మాతంగి వేషం, 11 వ తేది సోమవారం సున్నపు కుండలు, 12 వ తేది మంగళవారం గంగమ్మ జాతర సప్పరం, పేరంటాళ్ల వేషం, మే 13 వ తేది బుధవారం విశ్వరూప దర్శనం ఉంటుందని అందుకు

## రోడ్డు ప్రమాదాలపై యువత అప్రమత్తం ఉండాలి

### ఎస్ఐ మహేష్ నాయుడు....



ఓబులవారిపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

నేటి సమాజంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు మోవుతున్నాయని యువకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని. వేల కాని వేళలను హైవే రోడ్డులు అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తూ గమ్యం చేరుకో వాళ్లని ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు వాహనదారులకు సూచించారు పుల్లంపేట నుంచి చుట్టుగుంట వరకు డేంజర్ జోరుగా రవాణా శాఖ ఆ రోడ్డును గుర్తించడంతో అడపాదడప ఏడాదికి ఎంతోమంది రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడుతున్నారన్నారు. కుటుంబ యజమాని మృతి చెందితే ఆ కుటుంబం అభివృద్ధి శూన్యం అవుతుందని అందువల్ల వాహనాల నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించుకోవాలన్నారు. మంగంపేట కోడూరు బాలిపల్లి సెట్టిగుంట ప్రాంతాలలో మలుపులు వద్ద హైవే రోడ్లలో రాత్రివేళ పగలు తేడా లేకుండా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు అందువల్ల యువకులు మత్తుకు చిత్తు కాకుండా ప్రతి ఒక్కరు భావితరాల కోసం మంచి భవిష్యత్తు ఉండే యువత తప్పుదోవ పడకూడదని ప్రతి ఒక్కరూ సమాజానికి మార్గదర్శకులుగా తయారై ఆదర్శంగా నిలవాలన్నారు అంతే కాకుండా రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని వాహనదారులకు సూచించారు

## రొమ్మాల ఫౌండేషన్ రాజేష్ రెడ్డి దాతృత్వం...

### 5000 మందికి ఉచితంగా పెట్రోల్ పంపిణీ



.తిరుపతి రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త..

తిరుపతి రూరల్ మండలం తనపల్లిలో రొమ్మాల రాజేష్ ఫౌండేషన్ ద్వారా సోమవారం రొమ్మల రాజేష్ రెడ్డి దాదాపు 5వేల ద్విచక్ర వాహనాలకు ఒక లీటరు పెట్రోలు ఉచితంగా పంపిణీ చేయడమే కాక ప్రతి ఒక్కరికి మంచినీళ్ల బాటిల్ అందజేశారు. ఉచిత పెట్రోల్ పంపిణీతో ఆ ప్రాంతమంతా జాతర వాతావరణం సంతరించుకుంది. ముందస్తు భద్రతలో భాగంగా రాజేష్ రెడ్డి అభ్యర్థన వరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక వాహనం తరువాత మరొక వాహనం పంపుతూ సుమారు 3000 పైచిలుకు వాహనాలకు ఉచితంగా ఒక లీటరు పెట్రోలు స్వయంగా రొమ్మల రాజేష్ రెడ్డి దంపతులు పట్టారు. తరువాత ఒక్కొక్కరికి ఒక్కొక్క వాటర్ బాటిల్ అందజేశారు. ఈ సందర్భంగా రొమ్మల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పెట్రోలు కొరత ఏర్పడిందని ప్రచారాలు జరగడం వల్ల ప్రజలకు రొమ్మాల ఫౌండేషన్ ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కి చెందిన తన సొంత ఫీలింగ్ స్టేషన్లో దాదాపు 5000 మందికి ఉచితంగా ఒక లీటర్ పెట్రోల్ పంపిణీ చేయాలని సంకల్పించామన్నారు. స్టాక్ లో ఉన్న చివరి పెట్రోల్ బొట్టు వరకు వాహనదారులకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సురేష్ రెడ్డి, జ్యోత్స్న రెడ్డి, లాలిత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## రాత్రి 10 గంటలకు షాపులు మూసివేయాలి: ఎస్ఐ

నాగలాపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు నాగలాపురంలో రాత్రి 10 గంటల తరువాత అన్ని వ్యాపార సంస్థలు తప్పని సరిగా మూసి వేయాలని నాగలాపురం ఎస్ఐ సునీల్ స్పష్టం చేశారు. ఇటీవల పెరుగుతున్న చట్ట వ్యవస్థ సమస్యలు, రాత్రివేళలో జరుగుతున్న అనుచిత కార్యకలాపాలను నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, అందు కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. నిర్ణయాన్ని ఉల్లంఘించే షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వ్యాపారులు సమయానికి షాపులు మూసివేసి పోలీసుశాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

